

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 29 పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం- 02 - అక్టోంబర్ - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## ఏపీకి తీవ్ర వాయుగుండం ముప్పు



రాగల 12 గంటల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

రాగల 12 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం

అనంతరం తీవ్ర వాయుగుండంగా మారుతుందని హెచ్చరించింది


మత్స్యకారులు 4 రోజుల పాటు వేటకు వెళ్లవద్దని సూచించారు

తీర ప్రాంతాల్లోని అన్నిపోర్టులకు ప్రమాద హెచ్చరికలు జారీ

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాగల 12 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. అనంతరం తీవ్ర వాయుగుండంగా మారుతుందని హెచ్చరించింది. ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటే అవకాశముందని పేర్కొంది. - మిగతా 2 లో

# మెరుగైన పాలనతో ప్రజలకు ప్రయోజనం

- వ్యవస్థలను బాగు చేస్తున్నాం
- సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్న సీఎం
- విజయనగరం జిల్లా దత్తి గ్రామంలో పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు
- పింఛన్‌తో మాత్రమే సరిపెట్టకుండా సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని వెల్లడి
- విజయనగరం జిల్లాలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు
- రైతుల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా పని చేస్తున్నామని వెల్లడి
- వందలో 13 మందికి పింఛను ఇస్తున్నామని అందులో 59 శాతం మహిళలకే అందిస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు




ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. విజయనగరం జిల్లా దత్తి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం ప్రజావేదికలో గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడారు.మానవత్వంతో ఆలోచించి పింఛన్ అందిస్తున్నామని తెలిపారు. ప్రతి నెలా ఒక గ్రామానికి వచ్చి నేరుగా పర్యవేక్షిస్తున్నానని, అందులో భాగంగానే ఈ గ్రామానికి వచ్చానని సీఎం అన్నారు.దేశంలో 29 రాష్ట్రాలు ఉన్నాయని ఉత్తరప్రదేశ్‌లో కేవలం రూ.500 మాత్రమే పింఛను ఇస్తున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. వందలో 13 మందికి పింఛను ఇస్తున్నామని అందులో 59 శాతం మహిళలకే అందిస్తున్నామని వెల్లడించారు. ఒక్క పింఛన్‌తో మాత్రమే సరిపెట్టకుండా సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని అన్ని పథకాలు అమలు చేశామని వివరించారు. ఆడబిడ్డలు కష్టపడకూడదని ఆనాడు దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని అలానే ఈనాడు ఉచితంగా - మిగతా 2 లో

## ఈ కేసులన్నీ ఒక్క రోజులో పోయేవే: మిథున్ రెడ్డి


2 లో

తనపై అక్రమ కేసులు పెట్టారన్న మిథున్ రెడ్డి

జగన్ కోసం ఎన్ని కేసులైనా ఎదుర్కొంటామని వ్యాఖ్య

రాబోయేది జగనన్న ప్రభుత్వమేనని ధీమా

టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు మమ్మల్ని వేధించడం, మాపై కేసులు పెట్టడం మామూలే

## వ్యక్తిత్వ వికాసంతోనే దేశ నిర్మాణం

# అదే ఆర్ఎస్ఎస్ మార్గం

8 ప్రధానమంత్రి నరేంద్రమోదీ

8 ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ

8 వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణానికి పాటుపడే సంస్థ అని కొనియాడిన ప్రధాని

8 'నేను' నుంచి 'మనం' వైపు నడిపించే స్ఫూర్తిదాయక సంస్థగా అభివర్ణన

8 సంఘ్ పై ఎన్నో కుట్రలు జరిగినా ఎదుర్కొని నిలబడిందని వ్యాఖ్య

8 వ్యక్తిత్వ నిర్మాణానికి శాఖలు పవిత్ర వేదికలని కితాబు

8 భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ఆత్మ అని, ఒకవేళ ఈ మూల సూత్రమే దెబ్బతింటే భారత్ బలహీనపడుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) మొదటి నుంచి దేశ నిర్మాణమనే ప్రధాన లక్ష్యంతోనే పనిచేస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొనియాడారు. తన లక్ష్యాన్ని సాధించే దిశగా ఆర్ఎస్ఎస్ దీర్ఘకాలంగా నిబద్ధతతో ముందుకు సాగుతుండటం చాలా గొప్ప విషయమన్నారు. గత శతాబ్ద కాలంలో లెక్కలేనంత మంది జీవితాలకు దశను, దిశను చూపించి, వారిని బలోపేతం చేసిన ఘనత ఆర్ఎస్ఎస్‌దే అని ప్రధాని పేర్కొన్నారు. నదీతీరాల్లో మానవ నాగరికతలు విలసిల్లిన విధంగానే, ఆర్ఎస్ఎస్‌లో సంగమించి, దాని ప్రవాహ స్రవంతిలో మమేకమై ఎంతో మంది వికసించారని తెలిపారు. దేశ రాజధాని దిల్లీలో నిర్వహించిన ఆర్ఎస్ఎస్ శత వార్షికోత్సవాల్లో మోదీ ప్రసంగించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన ఒక పోస్టల్ స్టాంపును, రూ.100 నాణేన్ని విడుదల చేశారు. - మిగతా 2 లో

## రాజుల నుంచి పారిశ్రామికవేత్తల వరకు...తగ్గని శ్రీవారి కానుకల వైభవం

శతాబ్దాలుగా కొనసాగుతున్న శ్రీవారికి కానుకల సమర్పణ

శ్రీకృష్ణదేవరాయల కాలంలో అపూర్వ ఆభరణాల బహూకరణ

వివిధ మతాల వారు కూడా సమర్పించిన విలువైన కానుకలు

ఆధునిక కాలంలోనూ కోట్లాది రూపాయల విలువైన కిరీటాలు, హారాలు

భక్తికి, విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తున్న శ్రీవారి ఆభరణాలు

12వ శతాబ్దం నుంచే శ్రీవారికి కానుకలు అందించే సంప్రదాయం ఉన్నప్పటికీ, విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల పాలనలో ఇది శిఖరస్థాయికి చేరింది


2 లో

## పీవోకేలో పాక్ సైన్యం అరాచకం... ఆందోళనకారులపై కాల్పులు


2 లో

10 మంది మృతి

ప్రాథమిక హక్కుల కోసం పీవోకేలో ఆందోళన చేస్తున్న స్థానికులు

స్థానికుల ఆందోళనలతో మూడ్రోజులుగా అట్టుడుకుతున్న పీవోకే

పీవోకేలో మౌలిక సంస్కరణలు తీసుకురావాలని తమ 38 డిమాండ్లను అమలు చేయాలని ఏఏసీ ఆందోళనలకు పిలుపునిచ్చింది

మరోవైపు పాక్ తమ భూభాగంలో భారీ స్థాయిలో ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్లు నిర్వహిస్తోంది

## పాకిస్థాన్‌పై ఆపరేషన్ ఎందుకు ఆపారు?


2 లో

కేంద్రాన్ని ప్రశ్నించిన ఒవైసీ

పాక్ పై ఆపరేషన్ ఎందుకు ఆగిపోయిందో అర్థం కావడం లేదన్న ఒవైసీ

తనకు కలలు కనే అలవాటు లేదని వ్యాఖ్య

తమ లక్ష్యం కేవలం పదవులు చేపట్టడం కాదన్న ఒవైసీ

## బీఆర్ఎస్ పార్టీతో నాకు ఎలాంటి సంబంధం లేదు



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

బీసీ రిజర్వేషన్ల బిల్లుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్న కవిత

రెండు నెలలు ఆగి ఎన్నికలు పెడితే వచ్చే నష్టమేంటని ప్రశ్న

కోర్టులను ఈటల తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శ

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసమే తమ పోరాటమని ఆమె స్పష్టం చేశారు. - మిగతా 2 లో

# జూబ్లీహిల్స్ బైపోల్ వార్

- గెలుపు గుర్రానికే కాంగ్రెస్ ఛాన్స్
- జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై మహేష్ కుమార్ గౌడ్‌తో రేవంత్ రెడ్డి సమావేశం
- గెలుపు గుర్రాన్ని ఎన్నికలో నిలబెట్టాలని వెల్లడి
- జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులతో సమాలోచనలు
- ఇప్పటికే బీఆర్ఎస్ తమ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను ప్రకటించింది
- త్వరలో ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం



జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులతో సమాలోచనలు ప్రారంభించింది. ఇప్పటికే బీఆర్ఎస్ తమ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను ప్రకటించింది. త్వరలో ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉంది. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ కూడా తమ అభ్యర్థిని ప్రకటించాలని ఆలోచన చేస్తోంది. ఇందులో భాగంగానే ఇవాళ రేవంత్ రెడ్డితో జూబ్లిహిల్స్‌లోని ఆయన నివాసంలో సమావేశమైన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు గడ్డం వివేక్ వెంకట స్వామి, పొన్నం ప్రభాకర్‌లు - మిగతా 2 లో


# పాక్‌పై ట్రంప్ మోజు!



మళ్లీ ప్రచ్ఛన్న యుద్ధకాలం నాటి వైభవం పునరావృత మవు తుందని బహుశా పాకిస్తాన్ ఇన్ని దశాబ్దాల్లో ఎప్పుడూ ఊహించి వుండదు. ఆ దేశ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్‌ను స్వల్ప వ్యవధిలో మూడు సార్లు వైట్‌హౌ స్‌కు ఆహ్వానించి గౌరవించటం, నాలుగు రోజుల నాడు మునీర్‌తోపాటు ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సాదరంగా హత్తుకోవటం పాకిస్తాన్ దృష్టిలో చిన్న విషయాలేమీ కాదు. పైగా వారిద్దరికీ ట్రంప్ నుంచి దండిగా ప్రశంసలు దక్కాయి.ఒక పాక్ ప్రధాని అమెరికా అధ్యక్షుణ్ణి కలుసుకుని మాట్లాడటం 2019 తర్వాత ఇదే తొలిసారి. అలాగని పాకిస్తాన్‌ను ఎప్పుడూ పూర్తిగా దూరం పెట్టింది లేదు. ప్రపంచం నలుమూలలా గాలిస్తున్న ఉగ్రవాది బిన్ లాడెన్‌కు పాక్ ఆశ్రయమివ్వటం వంటి ఉదంతాలు అమెరికాకు ఆగ్రహం కలిగించినా, ప్రచ్ఛన్నయుద్ధ కాలం నాటి పాక్ సహకారాన్ని అమెరికా మరువదల్చుకోలేదు. అదే సమయంలో మనం నొచ్చుకోకుండా ఉండేందుకు ఆ దేశాన్ని కాస్త దూరం పెట్టినట్టు కనబడేది.ట్రంప్ తొలిసారి అధికారంలో కొచ్చినప్పుడు పాకిస్తాన్ పేరు చెబితే భగ్గుమనే వారు. అనంతరం వచ్చిన జో బైడెన్ సైతం పాకిస్తాన్‌ను తగినంత దూరంలోనే పెట్టారు. కానీ రెండోసారి అధికారంలో కొచ్చాక ట్రంప్ వైఖరి మారింది. భారత్ తన ఆదేశాలను శిరసా వహించటం లేదన్న అక్కసుతోపాటు స్వప్రయోజనాలపై దృష్టి పడింది. అందుకే పాకిస్తాన్‌కు అతిగా ప్రాధాన్యమిస్తున్నారు. ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.గత కాలపు చెలిమికీ, వర్తమాన సాన్నిహిత్యానికీ చాలా తేడా ఉంది. అప్పట్లో మన దేశం సోవియెట్ యూనియన్‌కు సన్నిహితంగా ఉండటం, తన ఒత్తిళ్లకు లొంగకపోవటం తదితర కారణాలతో ఆసియాలో అమెరికాకు పాకిస్తానే దిక్కయ్యేది. ప్రస్తుత పరిస్థితి వేరు. ట్రంప్‌కు ఇప్పుడు దేశ ప్రయోజనాల కన్నా స్వీయ ప్రయోజనాలే ముఖ్యం. మాజీ అధ్యక్షుడు ఒబామా మాదిరే తనకూ నోబెల్ బహుమతి వచ్చితీరాలని ఆయన పట్టు దలగా ఉన్నారు.భారత్ – పాక్ యుద్ధంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఏడు ఘర్షణలు ఆపాననీ, అందువల్ల శాంతి బహుమతికి తాను అర్హుడిననీ ఆయన తరచూ చెప్పుకుంటు న్నారు. మధ్యమధ్యన మాట మార్చినా భారత్%–%పాక్‌లు రెండూ చర్చించుకోబట్టే యుద్ధం ఆగిందని ట్రంప్ స్వయంగా మూడు నాలుగు దఫాలు అన్నారు. మునీర్ సైతం ఘర్షణలు నిలపాలన్నది ఇరు దేశాల నిర్ణయమని తెలిపారు. ఇప్పుడు ట్రంప్ అబద్ధానికి పాక్ వంత పాడుతోంది.ట్రంప్ కోరుకుంటున్నవి ఇంకా చాలా ఉన్నాయి. అందులో ఖనిజాలు ప్రధాన మైనవి. పాక్ భూగర్భంలో అపార ఖనిజ సంపద ఉంది. బంగారం, రాగి, మాంగనీస్, క్రోమైట్ వగైరా 92 రకాల ఖనిజాలు అక్కడ లభ్యమవుతాయని చైనా ఖనిజాభివృద్ధి సంస్థ పరిశోధనలు తేల్చిచెప్పాయి. ఇవిగాక ఏఐ, ఎలక్ట్రిక్ కార్లు వగైరాల్లో ఉపయోగపడే కీలక ఖనిజాలున్నాయి. ఇందులో అధికభాగం ఉగ్రవాదుల హవా సాగుతున్న బలూచిస్తాన్, ఖైబర్ ఫక్తున్‌ఖ్వా ప్రాంతాల్లో ఉన్నాయి.అందుకే ఖనిజ సంపద ద్వారా పాక్‌కు సమకూరే ఆదాయం 2 శాతం మించటం లేదు. నిరుడు పాకిస్తాన్ 521 ఉగ్రదాడులు ఎదుర్కొంది. అక్కడ విద్యుత్ కొరత కూడా తీవ్రంగా ఉంది. ఖనిజశుద్ధి పరిశ్రమలు స్థాపిస్తామంటేనే గనులు అప్పజెబుతామని పాక్ ఆశ చూపుతున్నా ఉగ్ర వాదం, విద్యుత్ సంక్షోభం కారణాలుగా చూపి ఏ దేశమూ ముందుకు రావటం లేదు. ఇప్పుడు ఆ ఖనిజ సంపదపై ట్రంప్ కన్నుపడింది. ఇదిగాక ట్రంప్ కుటుంబ భాగస్వామ్యం ఉన్న లిబర్టీ ఫైనాన్షియల్ సంస్థ నడిపే క్రిప్టో కరెన్సీ లావాదేవీలకు పాక్ అనుమతులిచ్చింది. ఆ దేశంపై మోజు పెరగటంలో వింతేముంది?పాకిస్తాన్‌లో ప్రజా ప్రభుత్వం ఉండగా, ట్రంప్ దాన్ని బేఖాతరు చేసి సైనిక దళాల చీఫ్‌కు ప్రాధాన్యమిచ్చి వ్యవహారాలు చక్కబెట్టుకోవటం ఆందోళనకరం. పాక్ సైన్యం అమెరికా ఒత్తిడి పర్యవసానంగా గత రెండు దశాబ్దాల నుంచి ప్రభుత్వంలో ప్రత్యక్ష జోక్యాన్ని తగ్గించుకుంది. తెరవెనక మంత్రాంగానికే పరిమితమైంది. కానీ ట్రంప్ పుణ్యమా అని మళ్లీ సైన్యం ప్రభావం పెరుగుతోంది. ఇది ఆ దేశానికి మాత్రమే కాదు... పొరుగునున్న మనకు కూడా ప్రమాదకరమైన పరిణామం. మన ప్రభుత్వం దీన్ని పరిగణనలోకి తీసుకోక తప్పదు.

# మెరుగైన పాలనతో ప్రజలకు ప్రయోజనం

**మొదటిపేజీ తరువాయి** – ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని వెల్లడించారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామని సీఎం చంద్రబాబు తెలిపారు.ఆదాయాన్ని పెంచడం ఆలోచన: రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చని అలానే ఈ పథకం ప్రారంభించిన 45 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 10 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని సీఎం వివరించారు. డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చింది టీడీపీ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. డ్వాక్రా రుణాలు తీసుకున్న ఆడ బిడ్డలు తిరిగి కడుతున్నారని కానీ పెద్ద పెద్ద వాళ్లు తీసుకున్న రుణాలు కట్టడం లేదు. ఆదాయాన్ని పెంచడం కోసం కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోందని రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని స్పష్టం చేశారు.''విశాఖ స్టీల్‌ప్లాంట్ కాపాడి రూ.11,400 కోట్లు ఇప్పించాం. విశాఖ ఐటీ హబ్‌గా మారబోతోంది. ప్రపంచస్థాయి కంపెనీలు విశాఖకు




తరలివస్తాయి. చివరివరకు పేదవాళ్ల కోసమే పనిచేస్తాను అలానే కష్టాలు లేని సుపరిపాలన అందిస్తాం. ఆడబిడ్డలు ఆర్థికంగా ఎదగాలన్నదే మా ఉద్దేశం. మెప్మా కింద 22 లక్షల మంది ఉన్నారు. రూ.10 వేల కోట్లు పొదుపు ఉంది. పేదవాళ్ల కోసం అన్న క్యాంటీన్లు ఇంకా పెంచుతాం. ఉత్తరాంధ్రలో రూ.2 వేల కోట్లు ఖర్చుపెట్టి వందశాతం అన్ని ప్రాజెక్టులు పూర్తిచేస్తున్నాం.'ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు: రైతు ఆదాయం పెరగాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఒకప్పుడు రైతును పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. అలానే ప్రజల ఆహారపు అలవాటలు మారాలని సూచించారు. విజయనగరం జిల్లా పేదరికంలో ఉందని తగినంత సాగునీరు లేదు కానీ కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని చెప్పారు. ఇప్పటికే రైతు భరోసా ఒక్కో రైతుకు రూ.6 వేలు వేశామని ఇంకా రూ.14 వేలు వేస్తామని వెల్లడించారు.యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహించామని అన్నారు. యువతకు అండగా ఉంటూ ఉద్యోగాలు కల్పించే బాధ్యత నాదని సీఎం హామీ ఇచ్చారు. ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తద్వారా 9 లక్షల ఉద్యోగాలు వస్తాయని సీఎం చంద్రబాబు వివరించారు.

# ఏపీకి తీవ్ర వాయుగుండం ముప్పు

**మొదటిపేజీ తరువాయి** – దీని ప్రభావంతో విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, యానాం, కోనసీమ, ఉభయ గోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని అధికారులు తెలిపారు. అదే విధంగా ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, అల్లూరి, మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని అన్నారు. మత్స్యకారులు 4 రోజుల పాటు వేటకు వెళ్లవద్దని సూచించారు. తీర ప్రాంతాల్లోని అన్నిపోర్టులకు ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు.గోదావరికి పెరిగిన వరద: గోదావరికి వరద మరింత పెరిగింది. ధవళేశ్వరం ఆనకట్ట వద్ద 13.6 అడుగులకు నీటిమట్టం చేరింది. మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతుంది. డెల్టా కాల్వలకు 13,200 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. సముద్రంలోకి 12.59 లక్షల క్యూసెక్కుల ప్రవాహం విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వరద ఉద్ధృతితో కోనసీమ లంక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. లంక గ్రామాల ప్రజల మరపడవలపైనే రాకపోకలు సాగిస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్ట్‌కు వరద ప్రవాహం క్రమంగా తగ్గుతోంది. జూరాల, సుంకేసుల జలాశయాల నుంచి వరద తగ్గుముఖం పడుతోంది. వరద ఉధృతి తగ్గడంతో 10 గేట్లను 20 అడుగులకు తగ్గించి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు 5 లక్షల 46 వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. 5 లక్షల 34 వేల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 5 వేల క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35 వేల క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 28 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.10 స్పిల్ వే గేట్లను 20 అడుగులు ఎత్తి 4 లక్షల 64 వేల740 క్యూసెక్కులు నాగార్జునసాగర్?కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 883 అడుగులకు చేరింది.



ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 204.78 టీఎంసీలుగా కొనసాగుతోంది.

# వ్యక్తిత్వ వికాసంతోనే దేశ నిర్మాణం అదే ఆర్‌ఎస్‌ఎస్ మార్గం

**మొదటిపేజీ తరువాయి** –

1963లో రిపబ్లిక్ డే పరేడ్‌లో ఆర్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు నిర్వహించిన మార్చ్ ఫొటోతో ఆర్‌ఎస్‌ఎస్ శత వార్షికోత్సవ స్మారక స్టాంపును రూపొందించడం ఆనందకర అంశమని ప్రధాని తెలిపారు. భారతమాత ఫొటోతో తొలిసారిగా ఒక నాణేన్ని విడుదల చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. వరద్ ముద్రలో సింహంపై కూర్చున్న భారతమాతకు స్వయం సేవకులు శిరస్సు వంచి నమస్సులు చేస్తుండటం రూ.100 కాయిన్‌పై ప్రింట్ చేశారని మోదీ పేర్కొన్నారు.

**భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ఆత్మ**

భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ఆత్మ అని, ఒకవేళ ఈ మూల సూత్రమే దెబ్బతింటే భారత్ బలహీనపడుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఆర్‌ఎస్‌ఎస్ బలంగా నిలబడిందని, అలుపెరగకుండా దేశానికి సేవలు అందిస్తోందని ఆయన పేర్కొన్నారు. దేశ సేవ, సామాజిక సాధికారత కోసం ఆర్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ఎనలేని త్యాగాలు చేశారని చెప్పారు. సమాజంలోని విభిన్న వర్గాల అభ్యున్నతి కోసం ఆర్‌ఎస్‌ఎస్ పనిచేస్తోందని, దేశ నిర్మాణం అనే ప్రధాన లక్ష్యంతో పనిచేస్తున్నందు వల్లే ఈ దిశగా పనిచేసే క్రమంలో ఎలాంటి వైరుధ్యాలూ రావడం లేదని ప్రధాని చెప్పారు. ఆర్‌ఎస్‌ఎస్ పరిధిలో ఎన్నో అనుబంధ సంస్థలు, సంఘాలు ఉన్నాయని, కేవలం 'నేషన్ ఫస్ట్' లక్ష్యం కోసమే అవన్నీ ఏకమై పనిచేస్తున్నాయని తెలిపారు.

'ఒక భారత్, గొప్ప భారత్' అనే అంశాన్ని ఆర్‌ఎస్‌ఎస్ నమ్ముతుందని, అయినప్పటికీ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాతి కాలంలో ఈ సంస్థను జాతీయ స్థాయిలో కనిపించకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేశారని తెలిపారు.“సరిగ్గా 100 ఏళ్ల క్రితం విజయదశమి పండుగ రోజునే ఆర్‌ఎస్‌ఎస్ ఏర్పాటైంది. రేపు మనమంతా విజయదశమిని జరుపుకోబోతున్నాం. చెడుపై మంచి గెలుపునకు, అన్యాయంపై న్యాయం విజయానికి, చీకట్లను చీల్చే వెలుగు తేజానికి ప్రతీక ఈ పండుగ. ఇలాంటి గొప్ప, సమున్నత లక్ష్యాలతోనే ఆర్‌ఎస్‌ఎస్ ఆనాడు ఆవిర్భవించింది. శతాబ్దాల తరబడి బ్రిటీష్ వారి బానిస సంకెళ్లలో దేశం బందీగా ఉన్నందువల్ల భారతీయుల ఆత్మ గౌరవం, ఆత్మ విశ్వాసం తగ్గిపోయాయి. దేశ ప్రజల్లో వీటిని మళ్లీ పెంచేందుకు ఆర్‌ఎస్‌ఎస్ చాలా పని చేసింది. భారతీయుల ఆలోచనల నుంచి ఆత్మన్యూనతా భావాన్ని పారదోలేందుకు ఈ సంస్థ ఎంతో కృషి చేసింది. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకుడు కేబీ హెడ్గేవార్ పాద పద్మాలకు వినమ్రమైన మనస్సుతో నివాళులు అర్పిస్తున్నాను. ఆయనే మాకు రోల్ మోడల్. స్ఫూర్తి ప్రదాత. కేబీ హెడ్గేవార్ ఆరాధనీయుడు. ఆర్‌ఎస్‌ఎస్ 100 ఏళ్ల వేడుకల్లో భాగమయ్యే అవకాశం దక్కడం మా తరం ఆర్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల అదృష్టం. ఈ సందర్భంగా దేశ సేవకు

# రాజుల నుంచి పారిశ్రామికవేత్తల వరకు..తగ్గని శ్రీవారి కానుకల వైభవం

**మొదటిపేజీ తరువాయి** –

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిపై భక్తికి, సమర్పించే కానుకలకు యుగాల చరిత్ర ఉంది. రాజుల కాలం నుంచి నేటి ఆధునిక పారిశ్రామికవేత్తల వరకు, హిందూ మతస్థులే కాకుండా ఇతర మతాల వారు సైతం ఏడుకొండలవాడికి విలువైన ఆభరణాలను సమర్పిస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. ఈ కానుకల వెనుక ఉన్నది కేవలం బంగారం, వజ్రాల విలువ కాదు.. యుగాలుగా కోట్లాది భక్తులు స్వామివారిపై కురిపిస్తున్న అచంచలమైన భక్తి, విశ్వాసం.

**12వ శతాబ్దం నుంచి శ్రీవారికి కొనసాగుతున్న కానుకలు**

12వ శతాబ్దం నుంచే శ్రీవారికి కానుకలు అందించే సంప్రదాయం ఉన్నప్పటికీ, విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల పాలనలో ఇది శిఖరస్థాయికి చేరింది. ఆయన 1513లో రెండు వేర్వేరు సందర్భాల్లో వజ్రాలు, కెంపులతో పొదిగిన కిరీటంతో పాటు నవరత్న ఖచిత ఆభరణాలు, స్వర్ణఖడ్గం వంటివి స్వామివారికి సమర్పించి తన భక్తిని చాటుకున్నారు. ఆకాశరాజు, తొండమాన్ చక్రవర్తి వంటి ఎందరో రాజులు స్వామివారికి అపురూప ఆభరణాలు అందించిన వారిలో ఉన్నారు.

**మతాలకు అతీతంగా ఏడుకొండలస్వామికి కానుకల వెల్లువ**

స్వామివారిపై భక్తి కేవలం హిందువులకే పరిమితం కాలేదు. బ్రిటిష్ పాలనలో చిత్తూరు కలెక్టర్‌గా పనిచేసిన థామస్ మన్రో స్వామివారికి ఒక పెద్ద గంగాళాన్ని కానుకగా ఇచ్చారు. అలాగే గుంటూరుకు చెందిన షేక్ హుస్సేన్ సాహెబ్, హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ మీరా వంటి వారు 108 బంగారు పుష్పాలను స్వామివారి పూజ కోసం సమర్పించడం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది.

**ఆధునిక కాలం కానుకలు**

రాజుల కాలం నాటి సంప్రదాయం నేటికీ అదే వైభవంతో కొనసాగుతోంది. ఆధునిక కాలంలోనూ శ్రీవారికి అత్యంత విలువైన కానుకలు అందుతున్నాయి. 2009లో గాలి జనార్ధనరెడ్డి సుమారు 42 కోట్ల రూపాయల విలువైన వజ్రకిరీటాన్ని సమర్పించారు. అలాగే, గోయంకా కుటుంబం 10 కిలోల బంగారు కిరీటాన్ని, పెన్నా సిమెంట్స్ సంస్థ 5 కోట్ల రూపాయల విలువైన వజ్రాల కటి, వరద హస్తాలను కానుకగా అందించారు.

**తిరుమల శ్రీవారి ఆభరణాలు.. తరగని భక్తికి నిలువుటద్దం**

రత్నకిరీటం, మేరు పచ్చ, సహస్రనామ హారం, సూర్య కఠారి వంటి అపురూప ఆభరణాలు ఉత్సవాల సమయంలో శ్రీవారి శోభను మరింత పెంచుతాయి. ఈ ఆభరణాలన్నీ కేవలం స్వామివారి ఖజానాకు అలంకారాలు కావు, తరతరాలుగా భక్తులు ఆయనపై చూపుతున్న ప్రేమకు, విశ్వాసానికి సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. అందుకే ఆయన 'సిరి'నివాసుడిగా భక్తులచే పూజలం దుకుంటున్నారు.

# పీవోకేలో పాక్ సైన్యం అరాచకం...ఆందోళనకారులపై కాల్పులు

**మొదటిపేజీ తరువాయి** – పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో పాక్ సైన్యం అరాచకం సృష్టించింది. పీవోకే ప్రజలను పాకిస్తాన్ రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కుతోందని జరుగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఈ క్రమంలో పాక్ బలగాలు ఆందోళకారులపై కాల్పులు జరపగా 10 మంది ప్రాణాలు కోల్పోయారు. ధిర్కోట్, ముజఫరాబాద్, బాఘ్, మిర్‌పూర్ ప్రాంతాల్లో ఈ మరణాలు చోటుచేసుకున్నాయని జాతీయ మీడియా వెల్లడించింది.అవామీ యాక్షన్ కమిటీ (ఏఏసీ) నేతృత్వంలో కొన్నిరోజులుగా పీవోకేలో నిరసనలు జరుగుతున్నాయి. పీవోకే ప్రజల ప్రాథమిక హక్కులను పాకిస్తాన్ హరిస్తోందని నిరసనకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పీవోకేలో మౌలిక సంస్కరణలు తీసుకురావాలని తమ 38 డిమాండ్లను అమలు చేయాలని ఏఏసీ ఆందోళనలకు పిలుపునిచ్చింది. పాక్ సర్కార్‌కు వ్యతిరేకంగా నిరసనలు తీవ్రమవుతుండడంతో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పాక్ పెద్ద సంఖ్యలో బలగాలను మోహరించింది. ఇంటర్నెట్‌ను నిలిపివేసింది. ఈ నిరసనలతో మార్కెట్లు, దుకాణాలు, రవాణా సేవలు నిలిచిపోయాయి. ఈ ఉదయం ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. తమను అడ్డుకునేందుకు బ్రిడ్జిలపై ఉంచిన షిప్పింగ్ కంటైనర్లను నదిలోకి నెట్టేశారు. ఈ క్రమంలోనే కాల్పులు జరిగాయి. ప్రస్తుత నిరసనలు ప్లాన్–ఏ అని, ఇంకా తమ వద్ద వేరే ప్రణాళికలు ఉన్నాయని ఏఏసీ లీడర్ షౌకత్ నవాజ్ మిర్ పాక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**సొంత ప్రజల పైనే డ్రోన్లతో దాడి**

మరోవైపు పాక్ తమ భూభాగంలో భారీ స్థాయిలో ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్లు నిర్వహిస్తోంది. బలోచిస్థాన్‌లోని సొంత ప్రజలపైనే శతఘ్నులు, మోర్టార్లతో దాడులు చేస్తోంది. దీనితో కుజ్దార్ జిల్లాలోని జెహ్రీ ప్రాంత ప్రజలు ఏం చేయాలో తోచక బిక్కుబిక్కుమంటున్నారు. వాస్తవం చెప్పాలంటే, గత 4రోజులుగా పాక్ సైన్యం చేస్తున్న దాడులతో ప్రజలు లాక్‌డౌన్‌లోకి వెళ్లిపోయారు. వారికి కనీసం ఆహారం, ఇంధనం కూడా లభించడం లేదని స్థానిక మీడియాలో వార్తలు వస్తున్నారు.పాక్ సైన్యం చేస్తున్న వరుస బాంబు దాడులతో పత్తి పొలాలన్నీ ధ్వంసమయ్యాయని, రైతులు తీవ్రంగా నష్టపోయారని మీడియా పేర్కొంది. ఛశ్మా ప్రాంతంలో శతఘ్నులు, మోర్టార్ల కారణంగా కొంత మంది పాక్ పౌరులు మరణించారని తెలుస్తోంది. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడంతో పూర్తిస్థాయి సమాచారం తెలియడం లేదు. బలోచ్ లిబరేషన్ ఆర్మీ(బీఎల్?ఏ), బలోచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ (బీఎల్?ఎఫ్?) లక్ష్యంగా పాక్ సైన్యం దాడులు చేస్తోంది. వాటి అధీనంలో ఉన్న జెహ్రీని తిరిగి స్వాధీనం చేసుకొనే లక్ష్యంతో పాక్ సేనలు ఈ దాడులు చేస్తోంది.ఇటీవలి కాలంలో ముష్కర పాక్ తమ సొంత ప్రజలపైనే దాడులు చేస్తోంది. గతనెల ఖైబర్ పఖ్తున్‌ఖ్వాలోని మాత్రె దారా గ్రామంపై ఫైటర్ జెట్లు ఎల్ఎస్–6 రకం 8 బాంబు లను వేశాయి. దీనితో పదుల సంఖ్యలో పాక్ పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఏడాది జనవరిలో అంతకుముందటి నెలతో పోలిస్తే ఉగ్రదాడులు ఏకంగా 42 శాతం మేర పెరిగాయి. ఈ విష యాన్ని పాకిస్థాన్ ఇనిస్టిట్యూట్ ఫర్ కాన్ఫ్లిక్ట్ స్టడీస్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. బలోచిస్థాన్ తర్వాత అత్యధికంగా ఉగ్రదాడులు జరిగేది ఈ ప్రావిన్స్‌లోనే కావడం గమనార్హం.

# ఈ కేసులన్నీ ఒక్క రోజులో పోయేవే: మిథున్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి** – ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయి, బెయిల్‌పై జైలు నుంచి విడుదలైన వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అధికార కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తనపై పెట్టినవి అక్రమ కేసులని, వీటిని చూసి భయపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. జైల్లో తనను ఒక ఉగ్రవాదిలా చూశారని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, రాష్ట్రంలో మళ్లీ రాబోయేది జగనన్న ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.జైలు నుంచి బయటకు వచ్చిన అనంతరం మిథున్ రెడ్డి ఓ ఛానెల్‌తో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. “టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు మమ్మల్ని వేధించడం, మాపై కేసులు పెట్టడం మామూలే. కేవలం మమ్మల్ని మానసికంగా ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతోనే ఈ అక్రమ కేసులు పెట్టారు. ఇలాంటి వాటికి భయపడతామని అనుకుంటే అది వారి భ్రమే అవుతుంది. ఇవన్నీ ఒక్కరోజులోనే వీగిపోయే కేసులు” అని ఆయన కొట్టిపారేశారు.రెండున్నర నెలల పాటు జైలు జీవితం గడపాల్సి వచ్చిందని, అక్కడ తనను చాలా ఇబ్బందులకు గురి చేశారని మిథున్ రెడ్డి తెలిపారు. అయితే, తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనకు, తమ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలిచారని పేర్కొన్నారు. “మా అధినేత జగన్ మా వెంటే ఉన్నారు. మా కుటుంబానికి ఎవరికీ ఇవ్వని గుర్తింపు ఇచ్చారు. ఆయన కోసం, మళ్లీ జగనన్న ప్రభుత్వాన్ని తీసుకురావడం కోసం ఎన్ని కేసులైనా ఎదుర్కొంటాం, ఎన్ని ఇబ్బందులైనా భరిస్తాం” అని ఆయన అన్నారు. కోర్టు ఆంక్షల కారణంగా కేసు గురించి ఎక్కువగా మాట్లాడలేనని, ఎన్ని కష్టాలు పెట్టినా అధైర్యపడేది లేదని ఆయన తేల్చిచెప్పారు.

# పాకిస్థాన్‌పై ఆపరేషన్ ఎందుకు ఆపారు?

**మొదటిపేజీ తరువాయి** – పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ ప్రారంభించిన సైనిక చర్యలను మధ్యలోనే ఎందుకు నిలిపివేశారని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కేంద్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. దేశమంతా ఒక్కతాటిపై నిలిచి, గట్టి సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్న సమయంలో ఆపరేషన్‌ను ఆపివేయడం వెనుక కారణమేంటని ఆయన నిలదీశారు.పహల్గాం దాడి జరిగినప్పుడు మీరే ప్రధాని అయితే ఏం చేసేవారని ఓ విలేకరి ప్రశ్నించగా, ఒవైసీ ఆ ప్రశ్నను సున్నితంగా పక్కనపెట్టారు. “సోదరా, అలాంటి కలలు కనే అలవాటు నాకు లేదు. నేను వాస్తవంలో ఉంటాను. మా లక్ష్యం కేవలం పదవులు చేపట్టడం కాదు” అని ఆయన స్పష్టం చేశారు.అనంతరం ఆయన అసలు విషయానికి వస్తూ, పహల్గాం ఘటన తర్వాత పాకిస్థాన్‌కు గట్టి బుద్ధి చెప్పేందుకు భారత్‌కు ఒక మంచి అవకాశం లభించిందని అన్నారు. “అదొక యుద్ధం లాంటి పరిస్థితి. అలాంటి సమయంలో ఆపరేషన్ ఎందుకు ఆగిపోయిందో నాకు నిజంగా అర్థం కావడం లేదు. దేశం మొత్తం గట్టి సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పుడు ఎందుకు వెనక్కి తగ్గారు? ఇప్పుడు పార్లమెంటులో కూర్చుని పీవోకేను స్వాధీనం చేసుకుంటామని మాట్లాడతారు” అంటూ ఆయన కేంద్రంపై విమర్శలు గుప్పించారు.ఈ ఏడాది ఏప్రిల్ 22న “మినీ స్విట్జర్లాండ్”గా పిలిచే పహల్గాంలోని బైసరన్ లోయలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఒక నేపాల్ జాతీయుడితో సహా 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దాడికి ప్రతీకారంగా భారత్ “ఆపరేషన్ సిందూర్” చేపట్టింది. పాకిస్థాన్, పీవోకేలోని 9 ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేసింది. సింధు జలాల ఒప్పందాన్ని నిరవధికంగా నిలిపివేయడంతో పాటు పాక్ జాతీయులను వెనక్కి పంపింది. దీనికి ప్రతిగా పాకిస్థాన్ డ్రోన్లతో భారత పౌర ప్రాంతాలపై దాడులకు దిగింది.

# బీఆర్ఎస్ పార్టీతో నాకు ఎలాంటి సంబంధం లేదు

**మొదటిపేజీ తరువాయి** – బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందే వరకు కేవలం రెండు నెలలు ఆగి ఎన్నికలు నిర్వహిస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టమేంటని ఆమె ప్రశ్నించారు. ఒకవైపు జీవో ఇచ్చి, మరోవైపు తమ అనుచరులతోనే కోర్టులో కేసు వేయించారని, ఈ విషయం సోషల్ మీడియాలో కూడా చర్చనీయాంశమైందని ఆమె వ్యాఖ్యానించారు. గ్రామాల్లో లేని సామాజికవర్గాలకు కూడా రిజర్వేషన్లు కేటాయించడం గందరగోళానికి దారితీస్తోందని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన కులగణన వివరాలను బయటపెడితే రిజర్వేషన్ల కేటాయింపులో స్పష్టత వస్తుందని కవిత సూచించారు.ఇదే సమయంలో, స్థానిక ఎన్నికలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపైనా కవిత తీవ్రంగా స్పందించారు. న్యాయస్థానాలను తప్పుదోవ పట్టించేలా ఈటల మాట్లాడుతున్నారని, ఆయన వ్యాఖ్యలు సొంతమా లేక పార్టీవి చెప్పించారా అని నిలదీశారు. ఈ వ్యాఖ్యల పట్ల ఈటల రాజేందర్ బీసీ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు.మరోవైపు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలను మార్చి గెజిట్ విడుదల చేసిందని ఆరోపించారు. అయితే, బతుకమ్మ నిమజ్జన కార్యక్రమంలో సీఎం పాల్గొనడాన్ని ఆమె స్వాగతించారు. ఈ సందర్భంగా, తనకు బీఆర్ఎస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని కవిత స్పష్టం చేయడం గమనార్హం.

# జూబ్లీహిల్స్ బైపోల్ వార్



**మొదటిపేజీ తరువాయి** – దాదాపు రెండు గంటల పాటు సమావేశం అయ్యారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులతో పాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు.రేసులో ఆశావహులెందరో : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్ల అమలు, రిజర్వేషన్లకు సంబంధించి వెలువడిన గెజిట్ నోటిఫికేషన్లు తదితర అంశాలపై చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే జూబ్లిహిల్స్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నవీన్ యాదవ్‌తో పాటు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ టికెట్ అడుగుతున్న వారిలో ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కంచర్ల విజయలక్ష్మి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, కార్పొరేటర్ సీఎన్ రెడ్డిలు ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**ఆ ముగ్గురికే బాధ్యతలు :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో తాజా రాజకీయ పరిస్థితులు, అభ్యర్థి ఎంపికలపై చర్చించినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా నియోజక వర్గంలో పర్యటిస్తూ అభివృద్ధి పనులు చేపడుతూ పార్టీని బలోపేతం చేసే దిశలో ముందుకు వెళ్లుతున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట స్వామి, తుమ్మల నాగేశ్వరరావులకే అభ్యర్థి ఎంపిక బాధ్యత అప్పగించారు. ఆశావహుల జాబితా సిద్ధం చేయడంతో పాటు వారికి పార్టీతో ఉన్న అనుబంధం, ప్రజల్లో వారికి ఉన్న పరపతి తదితర అంశాలను కూడా పొందుపరచాలని సూచించినట్లు తెలుస్తోంది.

**ఇటు జూబ్లీహిల్స్ – అటు స్థానికం :** ఇక స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. నిన్న రాత్రి జరిగిన జూమ్ సమావేశంలో ఈ నెల 5వ తేదీ లోపు ఒక్కో జడ్పీటీసీ స్థానానికి ముగ్గురు అభ్యర్థుల లెక్కన జాబితాను సిద్ధం చేసి పీసీసీకి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లాల ఇంఛార్జి మంత్రులకు సూచించారు. ఈ నెల 9వ తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండడంతో అభ్యర్థుల ఎంపికపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. మరోవైపు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవోపై హైకోర్టులో ఈ నెల 8వ తేదీన హైకోర్టులో విచారణ కొనసాగనుంది. ప్రభుత్వానికి అనుకూలంగానే న్యాయస్థానం నిర్ణయం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. న్యాయస్థానం ఇచ్చే తీర్పుకు అనుగుణంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుకు వెళ్లతామని స్పష్టం చేస్తున్నారు. ఈ నెల 8వ తేదీ తరువాతనే జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

## సంపాదకీయం

### హిందీ పెత్తనం కాదు, భాషా వైవిధ్యం కావాలి

త్రిభాషా సూత్రంపై మరోసారి విస్తృత రాజకీయ చర్చకు పరిస్థితులు పక్వమవుతున్నాయి. విద్యారంగ వాస్తవాలను నిశితంగా పరిశీలిస్తే ఏక భాషా విధానమే అమలవుతున్నట్లు స్పష్టమవుతుంది. ఆంగ్ల భాషలోనే విద్యా బోధన జరగాలన్న నిశ్చిత భావన సహజ వివేకానికి, విద్యపై విజ్ఞుల దార్శనికతకు విరుద్ధంగా ఉన్నది. మరింత ఘోరమైన విషయమేమిటంటే భాషా వైవిధ్యం నుంచి ఏక భాషా స్వామ్యానికి తిరోగమించడాన్ని రాజ్యవ్యవస్థే ప్రోత్సహించడం, పైగా ఆ తిరోగతిని ఆధునికతగా ప్రస్తుతించడం జరుగుతోంది! పాఠశాల బాలలకు మూడు భాషలు బోధించాలన్న విధానం అధికారికంగా త్రిభాషా సూత్రంగా సుప్రసిద్ధమయింది. 1968లో ఈ సూత్రానికి సర్వజనామోదం లభించింది. ఈ ప్రకారం పాఠశాల బాలలకు 'హిందీ భాషా రాష్ట్రాలలో హిందీ, ఇంగ్లీషు, ఆధునిక భారతీయ భాష (ఏదైనా ఒక దక్షిణాది భాషను బోధించాలిబీ హిందీయేతర రాష్ట్రాలలో హిందీ, ఇంగ్లీషు ప్రాంతీయ భాషను బోధించాలి'. దక్షిణ భారతావనిలో హిందీ వ్యతిరేక నిరసనలు వెల్లువెత్తిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ముఖ్యమంత్రుల సమావేశంలో ఈ త్రిభాషా సూత్రం ఆమోదం పొందింది. తొలుత రాధాకృష్ణన్ కమిషన్ (1948) ప్రతిపాదించిన ఈ త్రిభాషా సూత్రాన్ని విద్యావేత్త కొఠారి నేతృత్వంలోని తొలి విద్యా కమిషన్ అంగీకరించింది. దరిమిలా 1960లు, 1980ల్లో కేంద్రం రూపొందించిన ప్రథమ, ద్వితీయ జాతీయ విద్యా విధానాలలో ఈ త్రిభాషా సూత్రం భాగమయింది. త్రిభాషా సూత్రానికి హేతుబద్ధమైన ప్రాతిపదికలు ఉన్నాయి. భారత్‌లో అనేక భాషలు మాట్లాడతారు. ఒకటి కంటే ఎక్కువ భాషలలో మాట్లాడే వ్యక్తులు, జన సముదాయాలు అనేకమున్నాయి. సమున్నతమైన బహు భాషా సంస్కృతి వర్ధిల్లుతున్న దేశం మనది. భారతీయ అస్తిత్వంలో భాగమై భారతీయతను విశిష్టంగా నిర్వచిస్తున్న భాషా వైవిధ్యం కొనసాగేందుకు, ఆ భాషా బాహుళ్యాన్ని ప్రోత్సహించేందుకు మన విద్యా వ్యవస్థ ఒక ప్రధాన ఆలంబన కావాలి. బహు భాషల్లో విద్యాభ్యాసం ఆలోచనాశీలతను, చింతనాశక్తిని, సృజనాత్మకతను, విద్యాభివృద్ధికి, సామాజిక సహనానికి విశేషంగా తోడ్పడగలదనేందుకు శాస్త్రీయ రుజువులు ఉన్నాయి. మరి బహుభాషా సంస్కృతిని ప్రోత్సహించేందుకు, పరిపుష్టం చేసేందుకు త్రిభాషాసూత్రంను అమలుపరచడం కంటే మరో మేలు మార్గం మరేముంది? బాలలు అంచెలంచెలుగా మూడు కంటే ఎక్కువ భాషలు నేర్చుకోవాలని, ఎన్ని భాషలు అదనంగా నేర్చుకుంటే మాతృభాష, ద్వితీయ భాషలో ప్రావీణ్యాలను పెంపొందించుకోవడం సులభతరమవుతుందని, అధ్యయన ప్రగాఢత సమృద్ధమవుతుందని భాషావేత్తల, విద్యావేత్తల బృందం ఒకటి స్పష్టంగా చెప్పింది. మరి ఇప్పుడు త్రిభాషా సూత్రం ఎందుకు వివాదాస్పదమవుతోంది? జాతీయ విద్యా విధానం2020ని అమలుపరిచేందుకు తమిళనాడు ప్రభుత్వం సుముఖంగా లేక పోవడంతో ఆ రాష్ట్రానికి సర్వ శిక్షా అభియాన్ కింద ఇవ్వవలసిన నిధుల విడుదలను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. జాతీయ విద్యా విధానాన్ని అమలుపరిచి తీరాలన్న కేంద్ర ప్రభుత్వ ఆదేశాన్ని పాటించేందుకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎమ్‌కె స్టాలిన్ నిరాకరిస్తున్నారు. తమ పార్టీ మొదటి నుంచీ త్రిభాషా సూత్రాన్ని వ్యతిరేకిస్తూ వస్తోందని స్టాలిన్ అంటున్నారు.. తమ రాష్ట్రం ఎప్పుడూ పాఠశాల బాలలకు రెండు భాషల తమిళం, ఆంగ్లం బోధిస్తుందని ఆయన అన్నారు. త్రిభాషా సూత్రం ప్రకారం పాఠశాల విద్యలో మూడో భాషను కూడా బోధించి తీరాలన్నది హిందీ భాషను తమపై రుద్దేందుకు ఒక సాకు మాత్రమేనని ఆయన విమర్శించారు. స్టాలిన్‌తో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విభేదిస్తూ తమిళనాడు ప్రభుత్వం రాజ్యాంగానికి నిబద్ధమై ఉండాలని స్పష్టం చేశారు. త్రిభాషా సూత్రం విషయంలో తాము కట్టుబడి ఉండాల్సిన యుక్తమైన రాజ్యాంగ అధికరణ, నిబంధన ఏమిటో చెప్పాలని కేంద్రమంత్రిని తమిళనాడు ముఖ్యమంత్రి అడిగారు. భావోద్వేగపూరితమైన వాద ప్రతివాదాలివి. అందునా వచ్చే ఏడాది తమిళనాడు శాసనసభకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు పునః ప్రారంభమయినప్పుడు ఈ భాషా ఘర్షణ పార్లమెంటు లోపల, బయటా మరింత తీవ్రమయ్యే అవకాశమున్నది. త్రిభాషా సూత్రాన్ని ఆక్షేపించేందుకు, అనుమానించేందుకు డిఎంకె ప్రభుత్వానికి సహేతుకమైన కారణాలు ఉన్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం సమాఖ్య పాలనా విధానాన్ని తరచు ఉల్లంఘిస్తోంది. తమిళనాడు రాష్ట్ర గవర్నర్ భారతీయ జనతా పార్టీ పక్షాన నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారు. విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను మోదీ సర్కార్ పదే పదే అక్రమంగా వినియోగించుకుంటుంది. విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్‌ల నియమాకాలకు యూజీసీ కొత్త మార్గదర్శక సూత్రాలు ఇందుకొక తాజా ఉదాహరణ. విద్యా విధానాల అమలు విషయంలో, అందునా బోధనా మాధ్యమం వంటి సున్నితమైన విషయమై రాష్ట్రాలు తమ నిర్దేశాలను పాటించేలా కేంద్ర నిధుల మంజూరును ఒక సాధనంగా ఉపయోగించుకోవడమనేది సమంజసమైన పాలన కాదు, కాబోదు. ఎందుకంటే అది రాజ్యాంగ విరుద్ధమైనది. సమాఖ్య స్ఫూర్తిని ఉల్లంఘించేది.

# కొత్త రాజకీయ పొద్దుపొడుపు ఎప్పుడు

భారత దేశ రాజకీయాలు సంధి దశలో ఉన్నాయి. అయితే గత కొంతకాలంగా సంభవిస్తున్న పరిణామాలు భావి రాజకీయాల తీరుతెన్నులు మారబోతున్నాయన్న సంకేతాల నిస్తున్నాయి. ముఖ్యంగా బీజేపీ, కాంగ్రెస్ శిబిరాల్లో కదలికలు అనేక ఊహాగానాలకు దారితీస్తున్నాయి. ఓట్ చోరీ ఆరోపణల తర్వాత ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తప్ప కాంగ్రెస్‌లో మరో నేత కనపడడం లేదు. బీజేపీపై రాహుల్ తదుపరి ఆరోపణలు ఏమి చేయనున్నారన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొని ఉంది. ఓట్ చోరీపై ఇప్పటి వరకూ రెండు సార్లు విలేఖరుల సమావేశం నిర్వహించి, ఆయన వెల్లడించిన అంశాలకు చాలా ప్రచారం లభించింది. రాహుల్ తదుపరి వదిలే హైడ్రోజన్ బాంబు గురించి కూడా ఆసక్తి వ్యక్తమవుతోంది. నిజానికి కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్న సమయంలో కంటే పార్టీ అధ్యక్ష పదవిని వదులుకున్న తర్వాతే రాహుల్ గాంధీ చాలా జాగ్రత్తగా తన వ్యక్తిగత ప్రతిష్ఠ పెంచుకుంటూ వస్తున్నారు. భారత్ జోడో యాత్ర, భారత్ జోడో న్యాయయాత్ర రెండింటిలోనూ మేధావులు, ప్రజల దృష్టిని రాహుల్ విశేషంగా ఆకర్షించారు. డీలాపడ్డ కాంగ్రెస్ శ్రేణులకు కొత్త ఉత్సాహాన్ని సమకూర్చారు. రాహుల్ గాంధీ ఏమి చేస్తారన్న దానిపైనే తమ భవిష్యత్ ఆధారపడి ఉందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. భారత్ జోడో యాత్రల తర్వాత సామాజిక న్యాయంపై రాహుల్ దృష్టి సారించారు. శాస్త్రీయమైన కులగణన జరిపి వివిధ సామాజిక వర్గాలకు న్యాయం చేయాలన్న డిమాండ్‌ను లేవనెత్తారు. మరో వైపు భారత రాజ్యాంగం ప్రమాదంలో పడుతోందన్న భావనను కల్పించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. మోదీ తీసుకుంటున్న అప్రజాస్వామిక నిర్ణయాలను, చేస్తున్న వ్యవస్థల హననాన్ని ఆయన ప్రశ్నిస్తున్నారు. బిహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర' సందర్భంగా రాహుల్ చేసిన విమర్శలు బాగా చర్చనీయాంశమయ్యాయి. నిన్నమొన్నటి దాకా కాంగ్రెస్‌కు వారసత్వమే గుదిబండగా కనిపించేది. అయితే ఇప్పుడు ఆ వారసత్వంపై నేతల ఆశలు చిగురిస్తున్నాయి. గత ఏడాది అహ్మదాబాద్ లోనూ, ఈ ఏడాది పాట్నాలోనూ నిర్వహించిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల ద్వారా పార్టీకి పూర్వవైభవం తేవాలన్న ఆకాంక్షను పార్టీ కార్యకర్తల్లో రాహుల్ ప్రగాఢంగా రేకెత్తించారు. ఒకప్పుడు గుజరాత్, బిహార్‌లో జరిగిన ప్రజా ఉద్యమాలు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్‌ను దెబ్బతీసేందుకు కారణమయ్యాయి. 'మోదీ స్వంత రాష్ట్రంలో బీజేపీని ఓడించడం అవసరం' అని గత నెలలో గుజరాత్‌లో రాహుల్ ప్రకటించారు. గుజరాత్, బిహార్, ఒడిషాతో పాటు దేశమంతటా 'సంఘటన్ సృజన్ అభియాన్' పేరిట కాంగ్రెస్‌ను పటిష్ఠం చేసి, వ్యవస్థీకృత మార్పులు తెచ్చేందుకు రాహుల్ కీలక చర్యలు చేపట్టారు. అనేక రాష్ట్రాల్లో జిల్లా అధ్యక్షుల శిక్షణా శిబిరాలను నిర్వహిస్తున్నారు. జిల్లా స్థాయి నేతలతో రాహుల్ విడివిడిగా సంభాషిస్తున్నారు. డీసీసీ అధ్యక్షుల అభిప్రాయాలకు అభ్యర్థుల ఎంపికలో పరిగణనలోకి తీసుకుంటామని చెప్పి వారిలో ఉత్సాహం నింపుతున్నారు. డీసీసీ అధ్యక్షుల ఎంపికలో కూడా తొలిసారి ఏఐసీసీ పరిశీలకులను నియమించడం ఒక కీలక పరిణామం. పాట్నాలో ఒకప్పుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షుడుగా ఉన్న, మహాత్మాగాంధీ ఎన్నో చరిత్రాత్మక పోరాటాలు ప్రారంభించిన 'సదాకత్ ఆశ్రమ్' నిన్న మొన్నటి వరకు పాడుపడిపోయి ఉండేది. ఇప్పుడు దానికి పూర్వ కళ వచ్చేసింది. ఇటీవల ఏఐసీసీ విస్తృత వర్కింగ్ కమిటీ సమావేశం ఇదే భవనంలో జరపడం కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని కల్పించింది. ఎన్నికల షెడ్యూలు ప్రకటించకముందే రాహుల్, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఇద్దరూ కలిసి అత్యంత వెనుకబడిన వర్గాలకు న్యాయం కల్పించే మేనిఫెస్టోను (అతిపిఛ్‌డా న్యాయ సంకల్ప్) విడుదల చేశారు. ఇటీవల పార్లమెంట్‌లో చోటు చేసుకుంటున్న పరిణామాలను చూస్తుంటే ప్రతిపక్షాల కార్యాచరణను ప్రధానంగా రాహుల్ గాంధీయే నిర్దేశిస్తున్నారని స్పష్టమవుతోంది. ఆయన లేవనెత్తిన సామాజిక న్యాయ ఎజెండాను ఇతర ప్రతిపక్షాలు కూడా స్వీకరించినట్లు కనపడుతున్నది. ఉపరాష్ట్రపతి ఎన్నిక విషయంలో అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీయే



నిర్ణయించి, మిగతా ప్రతిపక్షాలను తనకు మద్దతుగా సమీకరించగలిగింది. రాహుల్ నిర్వహిస్తున్న సమావేశాలకు ప్రతిపక్ష నేతలు అందరూ హాజరవుతున్నారు. ఈ దేశంలో ప్రత్యామ్నాయ నేత రాహుల్ తప్ప మరొకరు లేరన్న విషయమై ప్రతిపక్షాలు పెద్దగా విభేదించడం లేదు. ఆర్జేడీ, డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ కూడా ఇప్పుడు కాంగ్రెస్ వైపు చూస్తున్నాయనడంలో అతిశయోక్తి లేదు. మోదీ ప్రభుత్వంపై రాహుల్ చేస్తున్న పరుష విమర్శలకు సోషల్ మీడియాలో కూడా అధిక ప్రాధాన్యం లభిస్తోంది. గతంలో బీజేపీ సోషల్ మీడియాలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా చాలా ప్రభావశీలమైన ప్రచారం చేసేది. ఇప్పుడు ఆ టెక్నిక్‌ను కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు కూడా నేర్చుకున్నాయి. రాహుల్‌ను అభిమానించే మీడియా విశ్లేషకుల బృందం ఆయన మాట్లాడిన మాటలకు సోషల్ మీడియాలో ప్రాచుర్యం తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తోంది. రాహుల్ మాట్లాడిన వెంటనే ప్రశాంత్ భూషణ్, యోగేంద్ర యాదవ్ నుంచి ప్రకాశ్‌రాజ్ వరకు అందుకుని ఆయనను సమర్థించడం ఒక పరిణామం. స్పష్టంగా చెప్పాలంటే దేశం ఇప్పుడు రాజకీయంగా, సైద్ధాంతికంగా బీజేపీ, కాంగ్రెస్ శిబిరాల మధ్య విడిపోతోంది. మోదీని వ్యతిరేకించేవారు, ద్వేషించేవారు కాంగ్రెస్ శిబిరంలో అనివార్యంగా చేరిపోతున్నారు. పార్టీలు కూడా అదే విధంగా విడిపోతున్నాయి. 2019లో 52 సీట్లు సాధించిన కాంగ్రెస్, 2024లో 99 సీట్లకు చేరుకుంది. 21.2 శాతం ఓట్లు సాధించి కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఏదో ఒక రూపంలో ఉన్నది. హిందీ బెల్ట్‌లోనూ, ఈశాన్యంలోనూ, మధ్య భారతంలోనూ, దక్షిణ భారతావనిలోను కాంగ్రెస్ ముద్రలు ఏదో ఒక రకంగా ఉన్నాయి. కాంగ్రెస్ ఎలాగైనా మరో 50 లేదా 60 సీట్లు అదనంగా సాధించగలిగితే 2029లో కాంగ్రెస్ సారథ్యంలో సంకీర్ణ ప్రభుత్వం నెలకొనడం ఖాయమన్న ఆత్మ విశ్వాసం ఆ పార్టీ నేతల్లో కనపడుతోంది. అయితే కాంగ్రెస్ పుంజుకుంటున్నదన్న వాతావరణం కాంగ్రెస్ నేతల్లో ఏర్పడినంతగా జనంలో ఏర్పడుతున్నదా? ఇప్పటి వరకూ కనపడుతోంది సంకేతపూర్వక మార్పే కానీ అది పార్టీని ఒక ప్రజా ఉద్యమంగా మార్చగలిగిన పరిణామం కాదు. కాంగ్రెస్ పుంజుకోవడం వాపా, బలుపా అన్నది తేలాల్సి ఉన్నది. రాహుల్ వ్యక్తిగత ప్రతిష్ఠ పెరిగి ఉండవచ్చు కాని అంతే వేగంగా సంస్థాగత బలం పటిష్ఠమైందా? ఇది సహేతుకమైన అనుమానమే! ఎందుకంటే కాంగ్రెస్‌లో పాత కాలం రాజకీయాలు ఇంకా సమసిపోలేదు. పదవులకై అదే కాట్లాట, వృద్ధ నేతలు వైదొలిగి కొత్త వారికి అవకాశం కల్పించే పరిస్థితి పూర్తిగా రాలేదు. రాహుల్ విశ్వసనీయత పెరిగి ఉండవచ్చు కానీ ఇందిరాగాంధీ లాగా ఒక ప్రజాప్రభంజనాన్ని సృష్టించగలిగిన నాయకత్వం కాంగ్రెస్‌కు రాలేదు. వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ నేతలు రాహుల్ యత్నాలకు తోడుగా పార్టీని బలపరిచేందుకు అంతగా కష్టపడడం లేదు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా బలోపేతమై ప్రతి చోటా ఎన్నికల్లో గెలిచేందుకు అవసరమైన యంత్రాంగాన్ని ఇంకా ఏర్పర్చుకోవల్సి ఉన్నది. బిహార్, ఒడిషా, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ తదితర చోట్ల పార్టీ వ్యవస్థ బాగా బలహీనమై నాయకులు లేని దుస్థితికి చేరుకున్నది. నాయకత్వాన్ని మరింత వికేంద్రీకరించి, సాహసోపేతమైన సైద్ధాంతిక ఎజెండాను కల్పించి, విశ్వసనీయ జాతీయ ప్రత్యామ్నాయంగా రూపొందించే దారిలో కాంగ్రెస్ ఇంకా అనేక చర్యలు తీసుకోవాల్సి ఉన్నది. ఏఐసీసీ కార్యాలయం ఇప్పటికీ జీవకళ కోల్పోయిన నెలవులా కనపడుతోంది. ఒకప్పుడు అక్కడకు ఎప్పుడు వెళ్లినా ఎంతో మంది తచ్చాడుతూ కనిపించేవారు. అక్కడ నాయకులను కలిస్తే తమ పనులు అయిపోతాయన్న ఆశతో వచ్చేవారు. మీడియాను కలిసి రాజకీయ పరిణామాలను విశ్లేషించే మేధావులు ఉండేవారు. ఇప్పుడు అక్కడికి వెళ్లడం అనవసరమనే భావన కనిపిస్తోంది. ఢిల్లీలోని దీనదయాళ్ మార్గ్‌లో బీజేపీ ఇప్పటికే ఒక అధునాతన ఆకాశ హర్మ్యాన్ని నిర్మించుకుని ఎవరికీ తెలియని రహస్య నిర్ణయాలు తీసుకునే నెలవుగా దానిని మార్చింది. ఒకప్పుడు అశోకా రోడ్ లోని బీజేపీ కార్యాలయానికీ, ఈ కార్యాలయానికీ ఎంతో తేడా కనిపిస్తోంది. అదే పరిస్థితి అక్బర్ రోడ్ లోని కాంగ్రెస్ కార్యాలయానికి, దీనదయాళ్‌లో కాంగ్రెస్ నిర్మించుకున్న అధునాతన కార్యాలయానికీ తేడా కనిపిస్తోంది. రెండూ కార్పొరేట్ భవనాల్లా కనిపిస్తున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో రెండు ప్రధాన పార్టీలు అవలంబిస్తున్న వైఖరి చాలా ఆశ్చర్యకరంగా ఉన్నది. నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే బీజేపీ అనేక విషయాల్లో ఆత్మరక్షణలో పడిందన్న విషయం వాస్తవం. అంతర్గత సమస్యలు, ఎన్నికల అక్రమాల నుంచి విదేశాంగ విధానం వరకు ప్రతిపక్షాలు లేవనెత్తే అనేక ప్రశ్నలకు ప్రభుత్వం సరైన సమాధానాలు చెప్పలేని స్థితిలో ఉన్నది. నిజమే కానీ ప్రతిపక్షాలు ఊహించినంత వేగంగా మోదీ గ్రాఫ్ పడిపోలేదు. మోదీ ఇప్పుడు ఎదుర్కొంటున్న సమస్యలు తాత్కాలికమైనవేనని, ఆయన వాటి నుంచి బయటపడి మళ్లీ పుంజుకుంటారని భావిస్తున్నవారు ఎందరో ఉన్నారు. హిందూత్వ ఆధారంగా మోదీని అభిమానించే జనం అంతగా తగ్గిపోలేదు.

# ప్రపంచం మనల్ని పొమ్మంటున్నది

అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాలతో పాటు యూరప్‌లోని పలు ప్రాంతాల్లో వలసలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిగాయి. ఆస్ట్రేలియాలో వలసదారులకు వ్యతిరేకంగా జరిగిన భారీ ప్రదర్శన నిజానికి అన్ని దేశాలకు చెందిన వలసదారులకు వ్యతిరేకంగా జరిగింది. కానీ, మీడియా మాత్రం ఒక్క భారతదేశానికి చెందినవారికి వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనగానే చిత్రీకరించాయి. ఒకవైపు వలసలకు వ్యతిరేకంగా ఇలా ప్రదర్శనలు జరుగుతుంటే మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒకరకంగా మన దేశం నుంచి ఆ దేశానికి వలస వెళ్లే వారిపై యుద్ధాన్నే ప్రకటించారు. ఈ వైఖరి ఈ రోజే పుట్టింది కాదు , భారతీయులు తమ అవకాశాలను కొల్లగొడుతున్నారనే భావన అమెరికా వారిలో చాలాకాలం నుంచే ఉన్నది. భారతీయులకు తమ కంపెనీల్లో అవకాశాలు ఇవ్వవద్దని అమెరికా అధ్యక్షుడు ఆ మధ్య బహిరంగంగానే పిలుపునిచ్చాడు. టారిఫ్‌లు 25 శాతం పెంచడం, ఫార్మాపై ఏకంగా 100 శాతం టారిఫ్ పెంచడం, హెచ్-1 బీ వీసాకు లక్ష డాలర్ల ఫీజు నిర్ణయించడం ఒకరకంగా ఇండియా మీద ట్రంప్ ఏకపక్షంగా యుద్ధం ప్రకటించడమే. యుద్ధం అంటే పూర్వకాలంలో వలె కత్తులు పట్టుకొని సైనికులు ఎదురెదురుగా నిలిచి కుత్తుకలు కోసుకోవడం కాదు. ఈ కాలంలో యుద్ధం అంటే వాణిజ్యపరంగా జరిగే యుద్ధమే. చైనా మీద ఇదేవిధంగా టారిఫ్‌ల యుద్ధం ప్రకటిస్తే చైనా పోరా కుయ్యా అన్నట్టు అమెరికాను ఖాతరు చేయలేదు. చైనాను అమెరికా భయపెట్టడం కాదు, చైనానే అమెరికాను దారికి వచ్చేట్టు చేసింది. చైనా ఉత్పత్తుల మీద అమెరికా ఆధారపడి ఉంది కానీ అమెరికా మీద చైనా ఆధారపడి లేదు. ఒకటిన్నర దశాబ్దాల కిందట పార్లమెంట్ సభ్యుల బృందం అమెరికా పర్యటనకు వెళ్లింది. ఓ సమావేశంలో ఈ బృందానికి చేతిలో పట్టుకొనే చిన్న సైజు అమెరికా జాతీయ పతాకం అందజేశారు. జెండాకున్న చిన్న కర్రపై అక్షరాలు చూసి ఈ బృందం ఆశ్చర్యపోయింది. అమెరికా జాతీయజెండాపై మేడ్ ఇన్ చైనా అని రాసి ఉన్నట్టు ఆ బృందంలో సభ్యునిగా వెళ్లిన అప్పటి రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి చెప్పారు. అమెరికా జాతీయ జెండా కోసం కూడా చైనాపై ఆధారపడాల్సిన పరిస్థితి. చైనాను బెదిరించాలని అమెరికా చూస్తే రేర్ ఎర్త్ మెటీరియల్స్ ఎగుమతిని నిలిపివేసి చైనానే అమెరికాను దారిలోకి తెచ్చుకున్నది. ప్రస్తుతం అమెరికాను కూడా ఎదిరించే స్థితిలో చైనా ఉంది. రష్యాతో మన దేశ స్నేహాన్ని కూడా సహించే స్థితిలో అమెరికా లేదు. చైనాతో మన దేశ ప్రధాని ఒకసారి సమావేశమైతేనే అమెరికా అధ్యక్షుడు సహించడం లేదు. అమెరికా అధ్యక్షునిగా ట్రంప్ ఉన్నా, మరో నాయకుడున్నా వారికి అమెరికా ప్రయోజనాలు ముఖ్యం. ట్రంప్ పదవీకాలం ముగిశాక ఇంకో అధ్యక్షుడు వస్తే ఇండియాతో సంబంధాలు బాగుపడతాయి, ఇండియాకు మేలు జరిగే నిర్ణయాలు తీసుకుంటారనుకుంటే అది మన అమాయకత్వమే అవుతుంది. మన దేశం మాత్రం మనకు మనమే విశ్వగురు అని ప్రచారం చేసుకుంటూ మన భుజాలు మనమే తట్టుకుంటున్నాం. 20 నుంచి 25 ఏండ్ల వయస్సు అత్యంత కీలకమైనది. ఈ కీలక కాలాన్ని యువత యూనివర్సిటీకి ఇస్తే, యూనివర్సిటీ ఆ విద్యార్థికి బదులుగా ఏమిస్తున్నది? అని ఓ సమావేశంలో సివిల్స్‌కు శిక్షణ ఇచ్చే ఖాన్ సార్ ప్రశ్నించారు. మన విద్యావ్యవస్థను నడిపిస్తున్నవారు ఈ ప్రశ్న తమకు తాము వేసుకోవాలి. 'అబ్ కీ బార్ ట్రంప్ సర్కార్' అంటూ ట్రంప్ విజయం కోసం మోదీ అమెరికాలో ఎన్నికల ప్రచారం చేసి, భారతీయుల ఓట్లు ట్రంప్‌కు పడేట్టు మోదీ చేసినా ట్రంప్ హయాంలోనే భారత వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నారు. ఒకవైపు అనేక పశ్చిమదేశాల్లో భారతీయులకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరుగుతున్నాయి. మరోవైపు భారత వలసదారులకు వ్యతిరేకంగా అమెరికా నిర్ణయాలు తీసుకొంటున్నది. ఈ ప్రభావం అన్నిరంగాల్లో ఉంటుంది. భారత ఐటీరంగంపై, ఫార్మా రంగంపై ప్రభావం తీవ్రంగా ఉండబోతున్నది. గత రెండు మూడు నెలల నుంచి స్టాక్ మార్కెట్‌పై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. ఒకే రోజు ఐటీ, ఫార్మా స్టాక్స్ ఇండెక్స్



రెండు శాతం మేరకు పడిపోయాయి. ఈ రెండు రంగాల్లో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ రెండు రంగాల నుంచి విదేశీ మారకద్రవ్యం ఎక్కువగా లభిస్తున్నది. దానిని దృష్టిలో పెట్టుకొని ట్రంప్ వీటిపైనే గురిపెట్టారు. ఇండియా నుంచి ఐటీ ఎగుమతులు అమెరికాకే ఎక్కువగా జరుగుతున్నాయి. వీటిపై టారిఫ్ విధించాలనే ఆలోచనలో అమెరికా ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. అదే జరిగితే దేశానికి మరింత నష్టం. అలా అని అమెరికాకు భయపడి అమెరికా నుంచి ఆహార ఉత్పత్తుల దిగుమతికి ద్వారాలు తెరిచి భారత వ్యవసాయరంగాన్ని ప్రమాదంలో పడేయమని కాదు. అధిక జనాభానే మన దేశ అభివృద్ధికి అవరోధంగా మారిందని ఇంతకాలం ప్రజలను నమ్మిస్తూ వచ్చారు. పాశ్చాత్య దేశాలు ఇప్పుడు జనాభా తక్కువతో సంక్షోభంలో పడిపోయాయి. అధిక జనాభా అవరోధం కాదు, అనుకూలం అని చైనా నిరూపించింది. ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న చైనా ఇప్పుడు అమెరికాను సైతం తలదన్నేందుకు సిద్ధమవుతున్నది. అమెరికాను వెనక్కి నెట్టి ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. మన దేశం మాత్రం మనకు మనమే విశ్వగురు అని ప్రచారం చేసుకుంటూ మన భుజాలు మనమే తట్టుకుంటున్నాం. '20 నుంచి 25 ఏండ్ల వయస్సు అత్యంత కీలకమైనది. ఈ కీలక కాలాన్ని యువత యూనివర్సిటీకి ఇస్తే, యూనివర్సిటీ ఆ విద్యార్థికి బదులుగా ఏమిస్తున్నది?' అని ఓ సమావేశంలో సివిల్స్‌కు శిక్షణ ఇచ్చే ఖాన్ సార్ ప్రశ్నించారు. మన విద్యావ్యవస్థను నడిపిస్తున్నవారు ఈ ప్రశ్న తమకు తాము వేసుకోవాలి. అక్బర్ ది గ్రేట్ పాఠాలు ఉండాల్సిందే అని ఓ వర్గం, తీసివేయాల్సిందే అని మరో వర్గం వాదులాడుకోవడం వద్దే మన తెలివి ఆగిపోతున్నది. అంతే కానీ, యూనివర్సిటీ నుంచి బయటకు వెళ్తున్న విద్యార్థికి బతుకు పోరాటం కోసం మనం ఏం ఇస్తున్నామనే ఆలోచన లేదు. అమెరికా వెళ్లి పొమ్మంటే కెనడా వెళ్లాలి. కెనడా పంపిస్తే జర్మనీకి వెళ్దామని ఇలా దేశాలు పట్టుకొని తిరగడమే కానీ, సొంత దేశం ఈ యువశక్తికి అవకాశాలు కల్పించడం లేదు. ఓట్ల రాజకీయాల్లో కులం, మతం ఉపయోగపడినట్టుగా ఉపాధి అవకాశాల అంశం ఉపయోగపడదు. అందుకే, రాజకీయపక్షాలు, అధికార పక్షం దృష్టిలో ఇది ప్రాధాన్యతా అంశం కాకుండాపోయింది. మన ఐటీ నిపుణులు లేకపోతే అమెరికాలో ఒక్క క్షణం గడవదు, మనం లేకపోతే అమెరికా వాడికి బతుకు లేదని మనల్ని మనమే పొగుడుకోవాలి. అమెరికా పెడుతున్న ఆంక్షల వల్ల మనకన్నా అమెరికాకే ఎక్కువ నష్టం కావచ్చు. కానీ, ఆ నష్టాన్ని భరించే స్థితిలో అమెరికా ఉన్నది. ఆ నష్టాన్ని భరించే స్థితిలో మన దేశం లేదు. అమెరికాలో మన ఐటీ ఇంజినీర్లకు అవకాశాలు లేకపోతే హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ ఇంకా దెబ్బతింటుంది, ఇంజినీరింగ్ కాలేజీల పని అయిపోతుంది. నిరుద్యోగం విలయతాండవం ఆడుతుంది. ఈ నష్టాన్ని అమెరికా పూడ్చుకోగలదు. మన దేశం ఈ నష్టాన్ని ఇప్పటికిప్పుడు తట్టుకోలేదు. తెలంగాణ ఏర్పడితే హైదరాబాద్ ఖాళీ అవుతుంది, మా వల్లే బతుకుతుందని తెలంగాణ ఉద్యమకాలంలో వాదించినట్టుగా ఇప్పుడు అమెరికా వ్యవహారంలో వాదిస్తున్నారు. మనవాళ్లు అమెరికా వెళ్లేది ఇక్కడి కన్నా, ఆ దేశంలో ఎక్కువగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని. అంతేకానీ, అమెరికాను అభివృద్ధి చేద్దామని కాదు. కేవలం మత నినాదాలు, కుల సమీకరణలతో విజయం సాధిస్తున్న బీజేపీ మేక్ ఇన్ ఇండియా నినాదానికే పరిమితం కాకుండా మన యువతకు ఉపాధి కల్పించే అవకాశాలు, మన దేశం అన్ని రంగాల్లో మన కాళ్ల మీద మనం నిలబడేట్టు చేయడానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఒక రెండు దశాబ్దాల కిందట ప్రపంచం గ్లోబల్ విలేజ్‌గా మారిపోయింది అనే ప్రచారం బాగా వినిపించేది. గ్లోబలైజేషన్ నుంచి ఇప్పుడు ప్రపంచంలోని ప్రతి దేశంలో 'మా దేశంలో మాకే అవకాశాలు' అని వలసలకు వ్యతిరేకంగా ఉద్యమాలు జరుగుతున్నాయి. ఈ ఉద్యమాలు ప్రాథమిక దశలోనే ఉండవచ్చు, ఇవి ఉధృతమైతే ముందుగా నష్టపోయేది మన దేశమే. గ్లోబ్‌లో కనిపించే ప్రతి దేశంలో భారతీయులున్నారు. ఈ దేశంలోనే ఉపాధి అవకాశాలు పెరిగితే వలసలను నమ్ముకోవలసిన అవసరం ఉండదు. పాశ్చాత్య దేశాల్లో భారతీయులకు వ్యతిరేకంగా చాపకింద నీరులా వ్యాపిస్తున్న వలసల వ్యతిరేక ఉద్యమాలపై ప్రభుత్వం దృష్టిసారించాలి.

# నాయకులకు కార్యకర్తలకు పూర్తి భరోసా కల్పించే బాధ్యతను తీసుకోవాలి

**ఎంపీ అవినాష్ రెడ్డికి అండగా ఉండే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి**

**రామ్మోహన్ రెడ్డి (చిత్తూరు బాబు)**



పులివెందుల అర్బన్ **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** పులివెందుల నియోజకవర్గ నాయకులకు మరియు కార్యకర్తలకు భరోసా కల్పించే బాధ్యతను వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకోవాలని, వై ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి అండదండల అందించే విధంగా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని వైయస్ కుటుంబ వీరాభిమాని రామ్మోహన్ రెడ్డి (చిత్తూరు బాబు) . ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల నియోజకవర్గ నాయకులను కార్యకర్తలను విస్మరించడంతోనే నిన్న జరిగినటువంటి జడ్పిటిసి ఎలక్షన్లలో ఘోర ప్రభావానికి కారణమని, పులివెందులలో నాయకులకు కార్యకర్తలకు పూర్తి భరోసా ఇచ్చే నాయకుడే లేరని, ఒక ఊరి నుండి మరొక ఊరికి పసల పోలిగాడు అన్నట్లు వేరే ఊరు వాళు ్ళ వచ్చి పులివెందులలో ఓట్లు వేసుకుంటుంటే గత ప్రభుత్వంలో సంపాదించుకున్న నాయకులు కూడా బయటకు రాలేని పరిస్థితిలో ఉన్నారని, అదే నాయకులకు కార్యకర్తలకు భరోసా ఇచ్చి ఉంటే బయటి ఊరు వాళ్ళు తిరిగి వారి ఊరికి వెళ్లేవారు కాదని. ఇక్కడ ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఒక్కడే ఒంటరి పోరాటం చేస్తున్నాడని, మీ కుటుంబం నుండి ఇంకొక నాయకుని తయారుచేసి నాయకులకు కార్యకర్తలకు అండగా ఉండే విధంగా చూడాలన్నారు. గత ప్రభుత్వంలో సంపాదించుకున్న నాయకులే కేసులకు భయపడి బయటకు రాలేక పోతున్నారని, అదే జగన్మోహన్ రెడ్డి నాయకులకు కార్యకర్తలకు పూర్తి భరోసా ఇస్తే వారంటే ఏమిటో నిరూపించుకుంటారన్నారు. ఇప్పటికే నాయకులు కార్యకర్తలు మనోధైర్యాన్ని కోల్పోయి ఉన్నారన్నారు. వచ్చే మున్సిపాలిటీ పంచాయతీ ఎన్నికల కైన వైయస్ కుటుంబం నుండి ఇంకొక నాయకుని వెలుగులోకి తీసుకొస్తే ఎంపీ అవినాష్ రెడ్డికి తోడుగా ఉంటారని అలానే వదిలేస్తే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూడా పులివెందుల పట్టు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ఇప్పటికే గ్రామాలలో పట్టణాలలో చర్చనీయాంశంగా ఎన్నికలు మారాయి అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇకనైనా మేలుకొని నాయకులను కార్యకర్తలను దగ్గరకు తీసుకొని వారికి భరోసా ఇవ్వాలని ఆయన కోరారు.

## హెచ్ఐవి గురించి చర్చిద్దాం - హెచ్ఐవి ని నివారిద్దాం





పులివెందుల అర్బన్ **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** హెచ్ఐవి గురించి బహిరంగంగానే చర్చించి హెచ్ఐవి నివారించే చర్యల గురించి అవగాహన కల్పిద్దామని ఎయిడ్స్ సొసైటీ టీం పేర్కొన్నారు. పులివెందుల పట్టణం లోని గాంధీ కూడలి,పూల అంగళ్ళ వద్ద, బస్టాండ్, బిఎస్ ఎన్ ఎల్, ఆర్ టి సి, పాత బస్టాండ్ తదితర ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆదేశాల మేరకు కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఐ ఈ సి టెంట్ హౌస్ లను ఏర్పాటు చేసి ప్రసంగించారు. ఈ టెంట్ హౌస్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం వివరిస్తూ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాప్తి నివారణ పైన ప్రజలను చైతన్య పరుస్తూ, హెచ్ ఐ వి కి మందు లేదు అని, నివారణ ఒక్కటే మార్గం అని, ప్రతి చోట హెచ్ఐవి, ఎయిడ్స్ గురించి చర్చించుకొంటూ ఉండటం వలన కూడా హెచ్ఐవి వ్యాప్తి ని నియంత్రించవచ్చు అని అన్నారు. ఈ సందర్భంగా అయా ప్రాంతాలలోని ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ వివరించారు. ఈ కార్యక్రమం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు సీడీఎస్ మేనేజర్ వల్లి, నగీన్ బాషా, అనురాధ, పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ర్యాలీ...



కనేకల్ **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** కనేకల్ బస్టాండ్ ఆవరణంలో రైతులకు వ్యవసాయ యాంత్రికరణలో ప్రస్తుతం అమలవుతున్న జీఎస్టీ మీద స్థానిక మండల వ్యవసాయ అధికారి అయినా ఆర్డీ జగదీష్ బాబు వారు ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ మరియు ఎంపీడీవో గారి సమక్షంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి వారు మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా రైతులకు జరుగుతున్న లబ్ధి గురించి అందులో రైతులకు జీఎస్టీ ద్వారా వ్యవసాయ పరికరాల మీద 18% నుండి5% వరకు తగ్గించడం జరిగింది. అని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీ చాంద్ భాషా మరియు మేజర్ పంచాయతీ కార్యదర్శి స్థానిక రైతులు. వ్యవసాయ శాఖ సిబ్బంది. పంచాయతీరాజ్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రి లో ఆయుధ పూజ





పులివెందుల **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** విజయదశమి పర్వదినం సందర్భంగా పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నందు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్,వైద్యులు డాక్టర్ సుకన్య, డాక్టర్ సౌమ్య, డాక్టర్ అనన్య ల చేతులమీదుగా ఆపరేషన్ థియేటర్ నందు దుర్గామాత పూజ మరియు ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమం లో ఆపరేషన్ థియేటర్ సిబ్బంది సుహాసిని,శిరీష, రక్తనిధి ల్యాబ్ టెక్నీషియన్ రాజు, హెడ్ నర్స్ లు, నర్స్ లు,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి గురించి చర్చిద్దాం - హెచ్ఐవి ని నివారిద్దాం




పులివెందుల **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** పులివెందుల పట్టణం లోని గాంధీ కూడలి,పూల అంగల్లువద్ద గల బస్టాండ్ లలోనూ, బిఎస్ ఎన్ ఎల్, ఆర్ టి సి, పాత బస్టాండ్ లలోనూ అలాగే పుర వీధులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆదేశాల మేరకు కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఐ ఈ సి టెంట్ హౌస్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ టెంట్ హౌస్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం గురించి వారు వివరిస్తూ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాప్తి నివారణ పైన ప్రజలను చైతన్య పరుస్తూ, హెచ్ ఐ వి కి మందు లేదు అని, నివారణ ఒక్కటే మార్గం అని, ప్రతి చోట హెచ్ఐవి, ఎయిడ్స్ గురించి చర్చించుకొంటూ ఉండటం వలన కూడా హెచ్ఐవి వ్యాప్తి ని నియంత్రించవచ్చు అని అన్నారు. ఈ సందర్భంగా అయా ప్రాంతాలలోని ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ వివరించారు. ఈ కార్యక్రమం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు సీడీఎస్ మేనేజర్ వల్లి, నగీన్ బాషా, అనురాధ, పుష్పరాజ్

## లింగాల మండలం ఇప్పట్ల వద్ద లారీ బైకు డి ఒకరు మృతి?





లింగాల **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** లింగాల మండలం ఇప్పట్ల సత్రం,సంచులు ఫ్యాక్టరీ మధ్యలో యాక్సిడెంట్ జరిగింది. లింగాల నుండి ఐచర్ వస్తుండగా పులివెందుల నుండి బైకు వస్తుండగా యాక్సిడెంట్ జరిగింది. ఈ యాక్సిడెంట్లో బైక్ మీద వెళ్లే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు మృతి చెందిన వ్యక్తి సింగారం గ్రామానికి చెందిన జయప్పగా గుర్తింపు వివరాలు తెలియాల్సి ఉంది.

# 3 న మానూరులో ర్యాలీ గ్రామసభ

**ఏలూరు తాసిల్దార్ విజయకుమార్ రాజు**



పులివెందుల **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** ఏలూరు రూరల్ మండలం బానూరు గ్రామంలో ఈ నెల మూడున ర్యాలీ అవగాహన సమావేశం జరుగుతుందని ఏలూరు రూరల్ మండలం తాసిల్దార్ జి విజయకుమార్ రాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా మూడో పేజీలో మానూర్లో రి సర్వే మండల రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ నాగమణి మండల సర్వేయర్ అన్ని గ్రామాల సర్వేలు వీఆర్వోలు వీఆర్ఏలు సమిష్టి కృషితో రి సర్వే పనులు జరుగుతుందని ఇందుకు గానురైతులకు అవగాహన కల్పించేందుకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశామన్నారు. రైతులు సమావేశానికి హాజరు కావాలని తాసిల్దార్ కోరారు.

## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ అను కార్యక్రమం పైన రైతులకు అవగాహన సదస్సు.

**మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి**






కమలాపురం **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** కమలాపురం మండలం నందు మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ అను కార్యక్రమం పైన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో భాగంగా పీఎం రత్నపుష్పమ్మ డివైఏసి , జ్ఞానేశ్వరి, జి ఎస్ టి ఓ, కమర్షియల్ టాక్స్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ తగ్గింపును ప్రతి రైతుకి తెలియచేయడానికి క్యాంపెయిన్ నిర్వహించడమైనది. ట్రాక్టర్ పైన 12 శాతం నుంచి ఐదు శాతం వరకు జీఎస్టీ తగ్గిందని అదేవిధంగా ట్రాక్టర్ పరికరాలపై కూడా జీఎస్టీ పన్ను 5%నకు తగ్గిందని తెలిపారు. డ్రోన్లపై 18 శాతం నుండి 5%నకు జిఎస్టి పన్ను తగ్గిందని వివరించారు. ట్రాక్టర్ మరియు వ్యవసాయ పనిముట్లను ఎగ్జిబిషన్ ద్వారా రైతులకు ప్రదర్శించారు. వ్యవసాయము వాటి అనుబంధ రంగాలకు ఉపయోగించే వస్తువులు పనిముట్లపై ఇప్పుడు ఐదు శాతం జీఎస్టీ మాత్రమే ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు , వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ మరియు కమర్షియల్ టాక్స్ ఆఫీస్ సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు ఘన సన్మానం.

**సేవలను గుర్తించి ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్య సంఘం.**



కమలాపురం **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** విజయదశమి పండగను పురస్కరించుకొని శ్రీ వాసవి మాత అమ్మవారి శాల ఆర్య వైశ్యుల కమిటీ ఆధ్వర్యంలో నగర పంచాయతీ చైర్మన్ ఎం మేరీ మరియు పారిశుద్ధ కార్మికుల సేవలను గుర్తించి దృశ్యాలువ పూలదండలతో ఆర్యవైశ్య కమిటీ వీరిని ఘనంగా సన్మానించారు. అలాగే పారిశుద్ధ కార్మికులకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ వారికి మంచి ఆయువు ఆరోగ్యాలు ప్రసాదించాలని వాసవి మాతను కోరిన ఆర్యవైశ్యులు.మా సేవలను గుర్తించి పండగ రోజున సత్కరించడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన పారిశుద్ధ కార్మికులు తెలియజేశారు. పరిశుద్ధ కార్మికులు ఆర్యవైశ్య కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కమిటీ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందించండి...

**జిల్లా రైతు నాయకులు సంబటూరు ప్రసాద్ రెడ్డి.**




కమలాపురం **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** రైతులకు సబ్సిడీ విత్తనాలు అందించండని కమలాపురం స్థానిక వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయం లో సంబటూరు ప్రసాద్ రెడ్డి బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రభీ సీజన్ ప్రారంభమైంది.రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. అలాగే ప్రకృతి కరుణించి వర్షాలు కొంచెం ముందే పడ్డాయి.రాష్ట్రంలో ఎరువుల కొరతతో రైతులు అగచాట్లు పడుతున్నారు.ఇకపై అధికారులు రైతుల పట్ల శ్రద్ధ చూపించి సమయానికి ఎరువులు డీఏపీలు అందించాలన్నారు.ఎక్కడ ఎంత వర్షపాతం నమోదయిందో ఎక్కడ ఏ పంటలు వేసుకోవాలో రైతులకు అధికారులు సూచనలు ఇవ్వాలన్నారు.సబ్సిడీ తో బుడ్డ శనగ, వేరుశనగ విత్తనాలు ప్రభుత్వం అందించాలి.రాజంపేట లో ముఖ్యమంత్రి 12 వందల రూపాయల మద్దతు ధర తో ఉల్లి కొనుగోలు చేస్తామన్నారు. అలాగే మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేసిన పరిస్థితి లేదన్నారు.ముఖ్యమంత్రి బహిరంగంగా రైతులకు హామీ ఇచ్చినా ఇంతవరకు అమలుకు నోచుకోలేదు.చీనీ రైతులు రేట్లు లేక అధ్వాన్న పరిస్థితిలో ఉన్నారు. అరటి రైతులకు టన్ను 4 వేల రూపాయలు కూడా అడిగే పరిస్థితి లేదు. పంటల బీమాపై అధికారులలో స్పష్టత లేదు ప్రభుత్వం ఏమి గైడెన్స్ ఇస్తుందో తెలియడం లేదు. పంటల బీమా కొంత మేరకు వచ్చినా అది




ఏంటి అనేది రైతులకు అధికారులు చెలియా పరచాలి.ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వైయస్సార్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**-గుండాల మోహన్ కుటుంబానికి అండగా ఉంటాం!**

**-ప్రముఖ న్యాయవాది ఏబిఎస్ అధ్యక్షుడు కలకోటి మహేందర్!**



ఆత్మకూర్/ **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** మండలంలోని నాగయ్య పల్లె గ్రామానికి చెందిన గుండాల మోహన్ ఇటీవల మరణించగా ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్ ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది అసైన్ భూమీ సమితి (ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించి 4వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచికి మారుపేరుగా నిలిచిన గుండాల మోహన్ అకాల మరణం బాధాకరమని ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కుమార్ గాడ్గే, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేందర్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నేరేళ్ళ బస్వారెడ్డి, మాజీ సర్పంచి మాదాసి సాంబయ్య,ధర్మ సమద్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాదాసి సుధాకర్, నాయకులు మాదాసి జగన్ రాజ్, మాదాసి కట్టమల్లు,మాదాసి సారంగం,మాదాసి చిన్న సమ్మయ్య, తదితరులు పాల్గోన్నారు.

# ఎర్ర సాంబయ్య ప్రజా జీవితం స్ఫూర్తిదాయకం

**చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**




ఆత్మకూరు/**(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** జీవితాంతం నిస్వార్థంగా నిజాయితీగా పేద ప్రజలకు సేవలు అందించిన మాదాసి ఎర్ర సాంబయ్య ప్రజా జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలంలోని నాగయ్య పల్లి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ మాదాసి ఎర్ర సాంబయ్య రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఎర్ర సాంబయ్య సొంత ఇండ్లు లేని నిరుపేదలకు అప్పటి మాజీ మంత్రి మాదాటి నరసింహా రెడ్డి సహకారంతో నిరుపేదలకు 56 పక్క గృహాలు నిర్మించారని,అదేవిధంగా గ్రామస్తులకు త్రాగునీటి బావిని త్రవ్వించి మంచినీరును అందించిన అపర భగీరథుడని కీర్తించారు.జీవితాంతం పీడిత వర్గాల పక్షాన నిలుస్తూ సమ సమాజం కోసం ఆయన పరితపించే వాడని గుర్తు చేశారు.పదవుల కోసం,ఆస్తుల కోసం, హోదాల కోసం తపించే నేటి రాజకీయ నాయకులున్న సందర్భంలో ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించిన ఎర్ర సాంబయ్య గారి ఆశయాలను ముందుకు తీసుకుపోయినప్పుడే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రజా సంఘాల చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్, ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి అధ్యక్షుడు కలకోటి మహేందర్, పూర్వ పిడిఎస్ యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గూడూరు మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెండెం రాజేందర్, ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లం ఓదేలు,ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,మాజీ సర్పంచి మాదాసి కారోబార్ మాదాసి రాజు,నాయకులు మాదాసి అశోక్, మాదాసి కట్టమల్లు,మాదాసి చిన్న సమ్మయ్య, రాధారపు అనిల్, గిన్నారపు రాజు,జినుక సంధ్య,మాదాసి కట్టమ్మ తదితరులు పాల్గోన్నారు.

## ఆశాలను ప్రభుత్వాలు ఆదుకోవాలి.

**7నుండి ఆశాలు ఆందోళన బాట.**

**ప్రభుత్వానికి జిల్లా అధ్యక్షురాలు యు. మరియమ్మ వినతి.**




కడప **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** జిల్లాలోని ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వంపరిష్కరించి ఆదుకోవాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) జిల్లా అధ్యక్షురాలు యు మరియమ్మ, జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి. శాంతమ్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించ కుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా కార్యకర్తల శ్రమను దోచుకుంటుందని అన్నారు. పని ఒత్తిడి తో మానసిక వేదనచెంది అనారోగ్యాలకు గురి అవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని,సాధారణ మరణం పొందిన ఆశా కార్యకర్తలకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించి వారి కుటుంబంలోని కూతురికి లేదా కోడలుకు ఆశా ఉద్యోగం ఇవ్వాలని, ఆశా కార్యకర్తలు ఒకటిన్నర దశాబ్దాలు కాలంగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించక పోవడం దుర్మార్గమన్నారు. రిటైర్మెంట్ ఆశాలకు వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో రిటైర్మెంట్ అయిన ఆశా కార్యకర్తలకు వృద్ధాప్య పెన్షన్,రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని ఇవ్వాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్న ప్రాంతాలలో ఆశా కార్యకర్తలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశాల సమస్యలు తక్షణం పరిష్కరించాలని కోరుతూ ఈనెల 7వ తేదీ నుండి జిల్లావ్యాప్తంగా ఆశా కార్యకర్తలు ఉద్యమ బాట పట్టాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కోశాధికారి సి. అమ్ములు, నగర అధ్యక్షురాలు ఏ. లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ ఈడిని మర్యాదపూర్వకంగా కలిసిన వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య



కడప **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** కడప జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ ని తన కార్యాలయంలో వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య మర్యాదపూర్వకంగా పూల బొకే ఇచ్చి కలిశారు. అనంతరం ఆయనతో మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ లో వచ్చే సంక్షేమ ఫలాలు బీసీలకు అందరికీ అందేలా చూడాలని కోరారు. ఆయన ఈ విషయం పై సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బత్తల వెంకటరమణ, బత్తల శీను, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు ఓబులేష్ పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ ఈడిని మర్యాదపూర్వకంగా కలిసిన వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య



కడప **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** కడప జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ ని తన కార్యాలయంలో వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య మర్యాదపూర్వకంగా పూల బొకే ఇచ్చి కలిశారు. అనంతరం ఆయనతో మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ లో వచ్చే సంక్షేమ ఫలాలు బీసీలకు అందరికీ అందేలా చూడాలని కోరారు. ఆయన ఈ విషయం పై సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బత్తల వెంకటరమణ, బత్తల శీను, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు ఓబులేష్ పాల్గొన్నారు.

## ఎస్పీ సెల్కే నచ్చికేత్ విశ్వనాధ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కృష్ణారెడ్డి, జనార్ధన్ రెడ్డి



కడప **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** నూతన జిల్లా ఎస్పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ని పాత కడప కృష్ణారెడ్డి మాజీ సర్పంచ్, దేవుని కడప ఎఫ్ ఎస్ సి ఎస్ లిమిటెడ్ చైర్ పర్సన్, టిడిపి 47 డివిజన్ యూనిట్ ఇంచార్జ్ కొండ్రెడ్డి జనార్దన్ రెడ్డి, నాగిరెడ్డి మహేశ్వర్ రెడ్డి, పుట్లపల్లి తదితరులు మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కడప జిల్లా లో శాంతిభద్రతలు పరిరక్షించాలని ఎస్పితో చెప్పడం జరిగింది ఎస్పీ సానుకూలంగా స్పందించారన్నారు.

## రాయలసీమ ప్రజలకు అన్ని విజయాలే కలగాలని...

## విజయదశమి శుభాకాంక్షలు..




**డాక్టర్ కుంచం వెంకట సుబ్బారెడ్డి**

కడప **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** మాతృ స్వరూపిణి శక్తి స్వరూపిణి సకల కోరికలు, మీరు కోరుకున్న వన్నీ, మీ మంచితనం చెడుపై విజయం సాధించాలని, విజయదశమి నుంచి దుర్గాదేవి మాతను కోరుకొంటూ... రాయలసీమ రాష్ట్ర ప్రజలకు, కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలుగజేయాలని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకట సుబ్బారెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# జగన్మాత ఆశీస్సులు అందరికీ లభించాలి

## ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురం, **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** చెడు మీద మంచి, దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకొనే విజయదశమి పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి ఆకాంక్షించారు. ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. దుష్టశక్తుల మీద దైవ శక్తుల స్ఫూర్తిదాయక విజయమే దసరా పండుగ ప్రతీక అని పేర్కొన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తివంతమైనదైనా అంతిమ విజయం మంచినే వర్తిస్తుందని తెలిపారు. ప్రజలందరికీ సుఖ శాంతులు, సిరి సంపదలను దుర్గామాత ప్రసాదించాలని అభిలషించారు. ప్రతి ఇంట సుఖ సంతోషాలు, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరిసేలా జగన్మాత దీవెనలు లభించాలని ఆకాంక్షించారు.

# ఓటచోర్ గద్దె చోడ్ కార్యక్రమం లో తుంపర్తి పరమేష్



ధర్మవరం **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** జాతీయ కాంగ్రెస్ పార్టీ మరియు ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఇనాయతుల్లా ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గం లో ఓటచోర్ గద్దె చోడ్ కార్యక్రమం తుంపర్తి పరమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వామ పక్షం నాయకులు పోలా రామాంజనేయులు, నరేంద్ర, సిపిఐ మధు, ఎస్ఎఫ్ఐ నాగార్జున మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు దాదు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.. ఈసందర్భంగా తుంపర్తి పరమేష్ మాట్లాడుతూ.. దేశావ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన..ఓట్ చోర్.. గద్దె చోడ్ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోంది నరేంద్ర మోడీ కి దేశ ప్రజలు మూడు పర్యాయలు పట్టం కడితే ప్రజలకుశాశ్వతం గా ఉపయోగపడే ఒక్కటంటే ఒక్క పని కూడ చేయకుండా.. వ్యవస్థలను వడకుంటూ సమస్థలను నాశనం చేస్తూ కులత్వంతో, మతతత్త్వం తో ప్రజలని విభజించి పాలిస్తున్నారు ఆఖరికి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కూడా దొంగలించే పరిస్థితి దేశం లో వుందంటే ఇంతకంటే దారుణం ఏముంది దేశంలో.. ప్రజాస్వామ్యన్ని కాపాడాలి అన్న పౌరుల ప్రతమిక హక్కులు కాపాడాలి అన్న దేశానికీ కాంగ్రెస్ పార్టీ అవసరం వుంది..రాహుల్ గాంధీ ని అఖండ భారతవానికి ప్రధానమంత్రి ని చేయడానికి కృషి చేస్తామని ధర్మవరం కాంగ్రెస్ పార్టీ తరపున తెలియజేస్తున్నాము అని తెలిపారు.

# అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం



పుట్టపర్తి, **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ( అని పిలుస్తారు. ?ప్రతి సంవత్సరం అక్టోబర్ 1వ తేదీన వృద్ధుల సహకారాన్ని గుర్తించడానికి, వృద్ధాప్య సమస్యలపై అవగాహన పెంచడానికి దీనిని జరుపుకుంటారు.ప్రపంచ జనాభా వృద్ధాప్యం చెందుతున్న నేపథ్యంలో, ఈ రోజు "అన్ని వయస్సుల సమాజం" ఆవశ్యకతను నొక్కి చెబుతుంది, వృద్ధులకు చురుకైన వృద్ధాప్యం, ఆరోగ్యం మరియు జీవితకాల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది.ఈ సంవత్సరం 2025 నాటి థీమ్ ఏంటంటే. "వృద్ధులు స్థానిక, ప్రపంచ చర్యలను నడిపిస్తున్నారు: మన ఆకాంక్షలు, మన శ్రేయస్సు, మన హక్కులు"జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఫైరోజ బేగం మాట్లాడుతూ,ఈ కార్యక్రమం జిల్లాలోని అన్ని గ్రామీణ ,ప్రాథమిక, సామాజిక జిల్లా ఆసుపత్రి, ఏరియా హాస్పిటల్ నందు అక్టోబరు ఒకటో తారీకు నుండి అక్టోబరు 31 తారీకు వరకు నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా సునీల్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా నాగేంద్ర నాయక్, జిల్లా ఏపీడిమియాలజిస్ట్ బాలాజీ నాయక్,డి డెమో బాబా ఫక్రుద్దీన్, ఆఫీస్ సూపర్డెంట్ ఫైరోజ్,నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీని కలిసిన రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా



పులివెందుల అర్బన్ **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** కడప జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నచికేత్ విశ్వనాథ్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా, పులివెందుల, తొండూరు మండల తెదేపా నాయకులు మల్లికార్జున రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా శాంతి భద్రతలు, చట్ట సువ్యవస్థ మరింత బలపడాలని కోరుతూ, ప్రజల భద్రతా పరిరక్షణలో ఎస్పీ విజయవంతం కావాలన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు.ప్రజల సంక్షేమం అభివృద్ధి శాంతి భద్రతల పరిరక్షణ పట్ల తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మర్యాద పూర్వకంగా తెలిపారు.లి ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు

# జాతీయ రేబిస్ నివారణ దినోత్సవము"

## డిఎంహెచ్ఓ డాక్టర్ ఫైరోజ బేగం



పుట్టపర్తి, వైద్యం, **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఛాంబర్ నందు డిఎంహెచ్ఓ డాక్టర్ ఫైరోజ బేగం ఆధ్వర్యంలో "జాతీయ రేబిస్ నివారణ దినోత్సవము" సందర్భంగా ప్రోగ్రాం అధికారులతో కలిసి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము సెప్టెంబర్ 28 వ తేదీ న లూయిస్ పాశ్చర్ వర్ధంతి సందర్భంగా వారు రేబిస్ వాక్సిన్ ని కనుగొన్నందులకు గౌరవముగా "జాతీయ రేబిస్ నివారణ దినోత్సవం" జరుపుకుంటున్నామని, ఈ సంవత్సరము ( మీరు, నేను, సమాజము భాగస్వామ్యం తో రేబిస్ ను నివారివారిద్దాం) అనే నినాదం తో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. రేబీస్ అనేది కుక్కలు, పిల్లులు మరియు అడవి జంతువుల ద్వారా మనుషులకు వ్యాప్తి చెందే ప్రమాదకరమైన వైరస్ వ్యాధి అని, ఒకసారి వ్యాధి వస్తే చికిత్స లేకుండా ప్రాణాంతకమవుతుందని, అయితే రేబీస్ ను 100 శాతం నివారించవచ్చు అన్నారు. రేబీస్ నివారణకు కుక్కలు, పిల్లులు, పెంపుడు జంతువులకు తప్పనిసరిగా రేబీస్ వ్యాక్సిన్ వేయించాలని, వీధి కుక్కల నుండి జాగ్రత్త వహించాలని, కుక్క కరిచినప్పుడు తక్షణమే గాయాన్ని సబ్బుతో శుభ్రం చేసి, దగ్గరలోని ఆసుపత్రిని సంప్రదించాలని ప్రజలలో అవగాహన పెంచడం ద్వారా 'రేబీస్ ఫ్రీ సొసైటీ' సాధ్యమవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐవో, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్, నాగేంద్ర నాయక్, డాక్టర్ సునీల్ , డెమో బాబా ఫక్రుద్దీన్,డిస్ట్రిక్ట్ ఎపిడమాలజిస్ట్ బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రతీ కుటుంబానికి అందాలి

సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ పై జిల్లాలో నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు

- జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ఐ-

బుక్కపట్నం మండల కేంద్రం లో సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్



బుక్కపట్నం,**(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రతీ కుటుంబానికి అందించాలని సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమాల నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. బుధవారం బుక్కపట్నం మండల కేంద్రం లోని పేరు బజార్ కూడలిలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జీఎస్టీ లో స్లాబులు తగ్గింపు కారణంగా ప్రజలు నిత్యం ఉపయోగించే టూత్ పేస్ట్ నుండి ఏ .సి. వరకు అదేవిధంగా రైతులు వినియోగించే సాగు పరికరాల నుండి టాక్టర్ వంటి పెద్ద వస్తువుల వరకు అన్నిరకాల వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయన్నారు. దీర్ఘకాలిక వ్యాధులకు వినియోగించే ఔషదాలు జీఎస్టీ నుండి మినహాయించారన్నారు. వీటిని ప్రజలకు తెలియజేసి, జీఎస్టీ లబ్ధిని ప్రతీ కుటుంబం సద్వినియోగం చేసుకునేలా నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మొదటి వారం ఇంటింటికీ వెళ్లి జీఎస్టీ తగ్గింపు కారణంగా ఏ వస్తువులు ఏ మేరకు తగ్గాయి, ప్రతీ కుటుంబానికి నెలకు ఎంత మేరకు ఆదా అవుతుందనే విషయాన్నీ తెలియజేయడం జరిగిందన్నారు. రెండవ వారం వ్యవసాయం, అనుబంధ రంగాలకు సంబంధించి వినియోగించే వస్తువులపై రైతులకు అవగాహన కలిగిస్తున్నామని, మూడవ వారం మానవ వనరుల అభివృద్ధి, విద్య, టూరిజం తదితర వాటికి సంబంధించి అవగాహన కలిగించడం జరుగుతుందని, నాల్గవ వారం ద్విచక్ర వాహనాలు, కారులు, భారీ వాహనాలపై జీఎస్టీ తగ్గుదల అంశాలపై ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రజలు వస్తువులను కొనుగోలు చేసే సమయంలో గతంలో ధరలు, జీఎస్టీ తగ్గిన తరవాత ధరలు గురించి వ్యాపారులను అడిగి తెలుసుకోవాలన్నారు. ప్రతీ కొనుగోలుకు తప్పనిసరిగా బిల్లులు పొందాలని కలెక్టర్ సూచించారు. మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ స్లాబులు తగ్గింపు ద్వారా ఏటా కొన్ని వేల రూపాయలు ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం జీఎస్టీ స్లాబులు తగ్గించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మేలు చేసే కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు. జీఎస్టీ 2. %యా% లో రైతులకు పెద్దఎత్తున లబ్ది చేకూరేలా పన్నుల స్లాబులను తగ్గించారన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యతను ఇస్తూ ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలుపుతున్నారన్నారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ రెండు వ్యాపార దుకాణాలను సందర్శించి జిఎస్టి పై పరిశీలించారు. అంతకుముందు సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ కరపత్రాలను విడుదల చేసి, సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అక్కడి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిఎస్ డబ్ల్యు ఎస్ నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్, ఎంపిడివో శ్రీనివాసులు, తహసీల్దార్ నరసింహులు, ఎం ఈ ఓ గోపాల్ నాయక్, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ జబ్బిర్ బాషా, జిఎస్టీ శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ రాజు, ఎపిడి శ్రీనివాసులు, ఏవో నటరాజ, విఆర్వోలు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆల్మట్టిపై చంద్రబాబు మాట్లాడరెందుకు ..?

ప్రాజెక్టు ఎత్తు పెంచితే రాయలసీమ ఏడారే

గతంలో ఆల్మట్టి ఎత్తు పెంచినా నోరు మెదపని బాబు

వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్రెడ్డి




కడప **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచేందుకు కర్నాటక కేబినెట్ తీర్మాణం చేసి, టెండర్లు కూడా పిలుస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మౌనం వహించడం దారుణమని వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం ఇక్కడి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1995 లో దేవెగౌడ సర్కార్ అల్మట్టి ఎత్తును 509 నుంచి 524 మీటర్లకు పెంచుతూ పనులు చేపట్టినా అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ముఖ్యమంత్రిగా నోరు మెదపకుండా రాష్ట్రానికి అన్యాయం చేశారన్నారు. 1996 లోక్ సభ ఎన్నికల్లో యునైటెడ్ ఫ్రంట్ ఛైర్మెన్ గా వ్యవహరించిన బాబు, కర్నాటక సీఎం దేవెగౌడను ప్రధానిగా చేయడంలో తానే కీలకంగా వ్యవహరించినట్లు చెప్పుకుంటారన్నారు. ఆయన ప్రధాని అయ్యాకే అల్మట్టి డ్యామ్కు నిధులు మంజూరై పనులు పూర్తయ్యాయన్నారు. ఇలా అప్పట్లో అల్మట్టి ఎత్తు పెంపును డ్డుకోకుండా చంద్రబాబు రాష్ట్రానికి అన్యాయం చేశారన్నారు. తాజాగా అల్మట్టి డ్యామ్ నీటి నిల్వ ఎత్తును 509 నుంచి 524 మీటర్లకు పెంచుతూ కేబినెట్ తీర్మాణం చేసిందన్నారు. దీంతో అల్మట్టి డ్యామ్ సామర్థ్యం 129.72 నుంచి 270,72 టీఎంసీలకు పెరుగుతుందన్నారు. కర్నాటక చర్యల వల్ల క్రిష్ణాజలాలు రాష్ట్రానికి వచ్చే పరిస్థితులు ఉండవన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో ఎగువ నుంచి చుక్కనీరు కూడా కిందికి వాడరాదు.వరసగా వరదలు వస్తే తప్పా క్రిష్ణా జలాలు కిందికి రావాలన్నారు. ఇదిలా ఉంటే పోలవరం నుంచి బనకచర్ల క్రాస్ వరకూ అనుసంధానిస్తామని, సోమశిల అనుసంధానం అంటూ ముఖ్యమంత్రి పొంతన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. మాట వరుసకు కూడా అల్మట్టి ఎత్తు పెంపుపై మాట్లాడకుండా రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. ఒకవైపు కర్నాటక, మరోవైపు తెలంగాణ ప్రాజెక్టులు నిర్మించడం వల్ల రాయలసీమ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదముందని హెచ్చరించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మొదలు పెడితే పర్యావరణ అనుమతులు లేవనే సాకుతో ఆ పనులు పూర్తి చేయకుండా ఉన్నారన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంతో పొత్తులో ఉన్న చంద్రబాబు పర్యావరణ అనుమతులు తీసుకొచ్చి ఈ పనులు పూర్తి చేయలేరని ప్రశ్నించారు. జీఎన్ఎస్ఎస్ నుంచి హెచ్ఎన్ఎ ఎస్ ఎన్ను కలిపే పనులు కూడా పూర్తి చేయలేదన్నారు. 17 ఏళ్లు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు, రాయలసీమకుగానీ ఇతర ప్రాంతాల అభివృద్ధికిగాని చేసింది శూన్యమన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్రగ్యులేటర్ సామర్థ్యాన్ని వైఎస్సార్. వైఎస్ జగన్మోహన్రెడ్డిలు పెంచారన్నారు. నంద్యాల, అన్నమయ్య, తిరుపతి, పుట్టపర్తి జిల్లాలను ఏర్పాటు చేసి, కొప్పర్తి, ఓర్వకల్లు సెజ్ ఏర్పాటు చేసి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఈ ప్రాంతానికి మేలు చేశారన్నారు. ఈవెంట్ల పేరుతో వారానికొసారి ఢిల్లీకి, నిత్యం విజయవాడ నుంచి హైదరాబాదు ప్రత్యేక విమానాల్లో తిరుగుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఆల్మట్టి ఎత్తుపెంపుపై ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకత్రాటిపైకి ఈ కార్యక్రమంలో రావాల్సిన అవసరముందన్నారు. దీనిపై పోరాటం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, కరీముల్లా, షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# వేగం, పారదర్శకత, చిత్తశుద్ధి ఈ మూడు కలిపితే..సీబీఎన్

పింఛన్ల పంపిణీ సందర్భంగా

అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

బుడ్డప్పనగర్ లో కలెక్టర్ ఓ.ఆనంద్

చేతుల మీదుగా పింఛన్లు అందజేత

గత ప్రభుత్వం 3రోజుల్లో చేసే పని..

మా ప్రభుత్వం 3గంటల్లో చేస్తోంది

అవకతవకలకు చెక్ పెడుతూ.. కొత్త పింఛన్లు

ఇస్తున్నాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

జిల్లాలో 2లక్షల 79వేల మందికి పింఛన్లు

అందజేస్తున్నాం..జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

సాయంత్రం 6గంటలకు 99శాతం

పింఛన్లు పంపిణీ పూర్తి చేస్తాం









అనంతపురం,**(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** వేగం, పారదర్శకత, చిత్తశుద్ధి ఈ మూడు కలిపితే ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు అని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో ఆయన ఉదయం నుంచి ఇంటింటికి వెళ్తూ పింఛన్లు పంపిణీ చేశారు. సాయి నగర్, నాయక్ నగర్, బుడ్డప్ప నగర్లలో జరిగిన పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. బుడ్డప్ప నగర్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద చేతుల మీదుగా పింఛన్లు అందజేశారు. కలెక్టర్, ఎమ్మెల్యే ఇరువురు లబ్ధిదారులను అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఎవరైనా డబ్బులు తీసుకుంటున్నారా.. ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు ఇస్తున్నారా లేదా అన్న అంశాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గంలో 22 కోట్ల 75 లక్షల రూపాయల పింఛన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకే 52% పంపిణీ పూర్తి చేశామన్నారు. గతంలో వాలంటీర్ వ్యవస్థ ఉన్నప్పటికీ పింఛన్ల పంపిణీకి మూడు రోజులు పట్టేదన్నారు. కానీ ఇవాళ మూడు, నాలుగు గంటల్లోనే మొత్తం పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇది చంద్రబాబు ఆలోచన తీరుకు నిదర్శనమన్నారు. అలాగే గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా పింఛన్లు అర్హతలు లేని వారు తీసుకున్నారని విమర్శలు చేశారు. ఇలాంటి అక్రమాలకు చెక్ పెడుతూ.. కొత్త పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఇవాళ కూడా 304 కొత్త పింఛన్లు ఇచ్చామన్నారు. రేషన్, పింఛన్లు పంపిణీని అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ప్రజల నుంచి దీనిపై హర్షం వ్యక్తమవుతోందన్నారు. మరోవైపు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 2లక్షల 79వేల మందికి పింఛన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. పింఛన్లు పంపిణీలో ఎక్కడా అక్రమాలకు అవకతవకలకు తావు లేదన్నారు. సాయంత్రం 6 గంటలకు మొత్తం 99శాతం పింఛన్లు పంపిణీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల నుంచి ఎక్కడ ఎలాంటి ఫిర్యాదులు కూడా లేవని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ కమిషనర్ పావని, నగర పాలకు సంస్థ డీఈ నరసింహ, అర్బన్ తహసిల్దారు హరికుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళి, కార్యనిర్వాహక కార్యదర్శులు గద్దం సుబ్రహ్మణ్యం, గాజుల ఆదెన్న, కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, పరమేశ్వర్, కడియాల కొండన్న, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, కార్పొరేటర్ బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్లు బల్లాపల్లవి, రాజారావు, టిడిపి నాయకులు సరిపూటి శ్రీకాంత్, సాకే జయప్ప, పుల్లన్న, కట్టుబడి బాబాజీ, జైబున్ని, మున్వర్, సింగవరం రవి, మణికంఠ బాబు, బళ్లారి గోపాల్, జాఫర్, నారాయణస్వామి యాదవ్, పూల భాష, గురు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సంరక్షణ అందరి భాధ్యత

బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజేష్

మాజీ మేయర్ స్వరూప







అనంతపురం, **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** వృద్ధాప్యం లో తల్లిదండ్రులను సంరక్షించాల్సిన భాధ్యత వారి పిల్లల మీద ఉందని అదే విధంగా సమాజం కూడా వారి సంరక్షణ కొరకు కొంత భాధ్యత వహించాల్సిన అవసరం ఉందని అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అన్నారు. ఈ దినం ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ వృద్ధాశ్రమాల వృద్ధులకు జిల్లా దివ్యంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, అపద్బంవుల సహాయ సేవ సంఘం మరియు సాయి ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన చీరలు, నిత్యావసర వస్తువులు,ఆశ్రమాలకు కావలసిన వస్తువుల పంపిణి కార్యక్రమం మరియు వృద్ధుల సమస్యల పై చర్చ కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొన్నాగా ఆపద్బంధు సేవా సంస్థ ఉపాధ్యక్షులు శంకరప్ప అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఆతన మాట్లాడుతూ అవసానదశలో ఉన్న వృద్ధులకు చేయుట నివ్వాలని వారి పై ప్రతి ఒక్కరు ప్రేమ, సానుభూతి, మానవతా దృక్పథంతో ఉండాలన్నారు. కాని ప్రస్తుత పరిస్థితులలో సొంత బిడ్డలు ఉన్న ఏంతో మంది నిరాదరణకు గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం సీనియర్ నాయకురాలు మాజీ మేయర్ మదమంచి స్వరూప మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 60 సం.ల పై పడిన వృద్ధులందరికి 4 వేలు రూపాయలు ఇస్తూనది ఆమె తెలిపారు. అంతే కాకుండా వృద్ధుల సంక్షేమం కొరకు అనేక కార్యక్రమాలను తెలుగు దేశం ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆమె తెలిపారు. వృద్ధుల యొక్క అపర అనుభవం జ్ఞాన సంపద వివిధ అంశాల పై వారికీ వున్నా పట్టు కుటుంబ సభ్యుల తో పాటు సమాజానికి ఎంతో ఉపయోగ పడుతుందని ఒకప్పుడు వుమ్మడి కుటుంబాలు వుండడం వలన ఎన్నో విషయాలపై వారు అవగాహనా కల్పించారని తను వ్యక్తి గతంగా మా అమ్మమ్మ దగ్గర ఎన్నో విషయాలు తెలుసుకున్నానని ఆమె తెలిపారు. వృద్ధుల సంక్షేమం కొరకు కృషి చేస్తున్న సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ ను, ఏ.జి.ఎస్.ఆర్ సంస్థ ప్రమీల రెడ్డి ని అతిథులు సన్మానించారు. సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు లేని సమాజం ఏర్పడాలని నేటి పరిస్థితులలో చదువుకొన్న ఏంతో మంది సంపాదన మోజుల తమ తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో చేరుస్తూ వారికి విలాసవంతమైన జీవితాన్ని ఇస్తున్నామని భావిస్తున్నారు కాని వారికి కావసిన ప్రేమ, ఆప్యాయత , అనురాగాలను పంచాలేకపోతున్నారు. ఆపద్బంధు సంస్థ కార్యదర్శి నర్పపల్లి నాగభూషణం మాట్లాడుతూ వృద్ధాశ్రమం లోని వృద్ధులకు ఏ అవసరం ఉన్న తనను సంప్రదిస్తే సహాయం అందించగలనని వీలైనంత సమయం ఆద్యాత్మిక కార్యక్రమాలలో ఉంటూ శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని ఆయన కోరారు. ఆపద్బాంధవు సేవా సంస్థ అధ్యక్షుడు పరుచూరి సూర్యప్రకాష్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం వృద్ధుల సంరక్షణ కొరకు ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేయడమే కాకుండా వారి కోసం చట్టాలను చేసిందని కాని వాటిపై సరియైన అవగాహన లేకపోవడంతో వాటిని సరిగా వినియోగించుకోలేక పోతున్నారని ఆయన తెలిపారు. అనంతరం వృద్ధాశ్రమ వృద్ధులకు చీరలు, దుప్పట్లను, నిత్యావసర వస్తువులను రైతు సంఘం నాయకుడు శ్రీనివాస రెడ్డి, అపద్బంవుల సహాయ సేవ సంఘం కార్యదర్శి నర్పేపల్లి నాగభూషణం, అతిథులు తదితరుల చేతుల మీదగా అందచేసారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారికి సాయి ట్రస్ట్ తరుపున నారాయణసేవ (అన్నదానం) ను శ్రీమతి రుక్మిణి సాయి కృష్ణ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సహాయం తో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ సిబ్బంది రాఘవ, ఆపద్బంధు సేవా సంస్థ వైస్ ప్రెసిడెంట్ శంకరప్ప సీనియర్ న్యాయవాది రామ్ కుమార్ సత్యారాం, వివిధ వృద్ధాశ్రమాల నిర్వాహకులు, వృద్ధులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రజలకు

# విజయదశమి శుభాకాంక్షలు

పుట్టపర్తి, **(కదిలించే వార్త) అక్టోబర్ 01 :** దుర్గామాత మహిషాసురుని సంహరించి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా... రాష్ట్ర వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ, జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నవరాత్రులలో భాగంగా శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజించి... పదవరోజు దశమితో విజయానికి సంకేతంగా దసరా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారన్నారు. ఈ దసరా పండుగ జిల్లా ప్రజలందరికి ధనం, ధ్యానం, ధైర్యం, అభయం, విజయం, ఆరోగ్యం, విద్య, సంతానం, సౌభాగ్యంతోపాటు ఆయుః రారోగ్యాలను కలుగజేయాలని... అన్ని రంగాలలో జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించాలని వారు ఆ ప్రకటనలో ఆకాంక్షించారు.

# పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల



గండేపల్లి,(కదిలించే వార్త) అక్టోబర్ 01 : నిరుపేదల బతుకుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు భరోసాగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం రాజీలేని విధంగా పనిచేస్తుందని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు పేర్కొన్నారు. బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.గండేపల్లి మండలం సింగరం పాలెం గ్రామంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడతూ రాష్ట్రంలో 62 లక్షల 95 వేల మందికి రూ.32,520 కోట్లు వెచ్చించి ఎన్టీఆర్ భరోసా పథకం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛను అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జగ్గంపేట నియోజకవర్గంలో సూపర్ సిక్స్ హామీలన్నీ సంపూర్ణంగా అమలు జరుగుతున్నాయని స్త్రీ శక్తి పథకం, తల్లికి వందనం పథకం, అలాగే పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో 2.5 లక్షల మంది పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. జీఎస్టీ రేట్లు భారీగా తగ్గించి ప్రజలకు మేలు జరిగేలా చేసామన్నారు. గత ప్రభుత్వం రైతులకు బకాయిలు పెట్టిన ధాన్యం డబ్బు రూ.1674 కోట్లు విడుదల చేసి 85 వేల మంది రైతులకు లబ్ధి కలిగించా మన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చామన్నారు. అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని వైసిపి కూటమి ప్రభుత్వంపై విచాప్రచారం చేస్తుందని అన్నారు. ఆ విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కూటమి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అక్కిన సుదర్శన్ రావు, అక్కిన నాగేశ్వరరావు, బుల్లి దొర, ఎన్ కొండ, బాబ్జి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో జీఎస్టీపై అవగాహన ర్యాలీ




జగ్గంపేట(కదిలించే వార్త) అక్టోబర్ 01 : జగ్గంపేట పట్టణంలో బుధవారం నాడు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అధ్వర్యంలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్టి తగ్గింపు పై ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించేలా ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శరవణ హోమ్ నీడ్స్ షాప్ కు వెళ్లి అక్కడున్న కస్టమర్లకు అవగాహన కల్పించారు. ముందుగా షాపుకు చేరుకున్న నవీన్ కు షాప్ యజమానులు బోండా శ్రీను, రాజేష్ ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం వీరభద్ర కిరణా జనరల్ షాపులలో ఉన్న ప్రజలకు జిఎస్టి తగ్గించడం ద్వారా సామాన్య ప్రజలకు అందుబాటులో ధరలలో నిత్యావసర వస్తువుల అందుబాటులోకి వచ్చాయని ప్రజలకు వివరించారు. 28 శాతం ఉన్న జీఎస్టీ 18 శాతానికి 18 శాతం ఉన్న జిఎస్టి ఐదు శాతానికి తగ్గించి సామాన్యులకు అన్ని ధరలు అందుబాటులోకి వచ్చే విధంగా ఉన్నాయని జ్యోతుల నవీన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పాంద్రంకి రాంబాబు, దేవరపల్లి మూర్తి, వేములకొండ జోగారావు, పీల మహేష్, రాయి సాయి సాంబత్తుల చంద్రశేఖర్, తుమ్మల కిషోర్, నండ్ల చిరంజీవి, కొండ్రోతు శ్రీను, నలమాటి ఆనంద్, పలివెల ఏసు రాజు, సందక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి రికార్డు లాభాలు

సింగరేణి సంస్థ లాభాల్లో దూసుకెళుతున్నది. అద్భుతమైన ప్రదర్శనను కనబరుస్తూ ఈ ఏడాది మొదటి అర్ధభాగంలోనే అధనంగా వెయ్యికోట్లకు పైగా లాభాలు గడించినట్టు సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరాం తెలిపారు. ఏప్రిల్ నుంచి అక్టోబర్ మధ్యకాలానికిగాను పన్ను చెల్లింపులకు ముందు రూ. 4 వేల కోట్ల స్థూల లాభాన్ని ఆర్జించినట్టు పేర్కొన్నారు. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.2,932 కోట్లతో పోలిస్తే 36 శాతం అధికమని చెప్పారు. అలాగే గడిచిన ఆరు నెలల్లో బొగ్గు అమ్మకాల ద్వారా రూ.17,152 కోట్లు, విద్యుత్తు విక్రయాల ద్వారా రూ.2,286 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

# నిన్నటి వరకు ఆ కంపెనీలో నెల జీతగాళ్లు- నేటి నుంచి కోటీశ్వరులు- ఎలా అంటే?

దలాల్ స్ట్రీట్?లో స్విగ్గీ గ్రాండ్ ఎంట్రీ - ఏకంగా 500 మందిని కోటీశ్వరులను చేసిన ప్రముఖ ఫుడ్ డెలివరీ, క్విక్ కామర్స్ సంస్థ స్విగ్గీ దలాల్ స్ట్రీట్?లో గ్రాండ్?గా ఎంట్రీ ఇచ్చింది. అంతేకాదు దాదాపు 500 మంది స్విగ్గీ ఉద్యోగులను ఏకంగా కోటీశ్వరులను చేసింది. ఇలా కరోడ్ పతి అయిన వారిలో ప్రస్తుతం స్విగ్గీలో పనిచేస్తున్న ఉద్యోగులతోపాటు, మాజీలు కూడా ఉన్నారు. స్విగ్గీ తమ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా 'ఎంప్లాయీస్? స్టాక్ ఆప్షన్ ప్లాన్?' తీసుకువచ్చింది. దీని మొత్తం విలువ రూ.9,000 కోట్లుగా ఉంది. దీనిలో స్విగ్గీలో పనిచేస్తున్న దాదాపు 5000 మంది సిబ్బందికి వాటాలు ఉన్నాయి. స్విగ్గీ ఐపీఓ ఇష్యూ ధర రూ.371 - రూ.390గా ఉంది. కానీ బుధవారం ఎన్?ఎస్?ఈలో స్విగ్గీ షేర్లు ఇష్యూ ధర రూ.390 కంటే, దాదాపు 8 శాతం ప్రీమియంతో లిస్ట్ అయ్యాయి. అంటే సిగ్గీ షేర్లు మార్కెట్లో రూ.420 వద్ద లిస్ట్ అయ్యాయి. అలాగే బీఎస్?ఈలో స్విగ్గీ ఇష్యూ ధర కంటే 5.64 శాతం ఎగబాకి రూ.412 వద్ద లిస్ట్ అయ్యింది. తరువాత ఆ లాభం 7.67 శాతం పెరిగి రూ.419.95కు చేరింది. దీనితో తమ ఉద్యోగుల షేర్లు విలువ అమాంతం పెరిగింది. దీనితో దాదాపు 500 మంది ఉద్యోగుల దగ్గర ఉన్న షేర్ల విలువ రూ.2 కోట్ల వరకు పెరిగింది. అంతేకాదు ఈ బంపర్ లిస్టింగ్? ద్వారా 5000 మంది స్విగ్గీ ఉద్యోగుల వద్ద షేర్ల విలువ ఏకంగా రూ.9,000 కోట్లకు పెరిగింది.

**ఐపీఓ డీటైల్స్ ఇవే!**

స్విగ్గీ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 8న ముగిసింది. షేర్ ధరల శ్రేణిని రూ.371-390గా కంపెనీ నిర్ణయించింది. ఇందులో తాజా షేర్ల జారీ ద్వారా రూ.4,499 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.6,828 కోట్లు సమీకరించింది. వాస్తవానికి రూ.11,327 కోట్ల విలువైన ఈ ఐపీఓ మొత్తం 3.599 రెట్ల వరకు సబ్‌స్క్రిప్షన్ పొందింది. 16 కోట్ల షేర్లకు గానూ 57.53 కోట్ల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 6.02 రెట్లు సబ్‌స్క్రైబ్ అవ్వగా, రిటైల్ ఇన్వెస్టర్లు 1.14 రెట్ల వరకు సబ్‌స్క్రైబ్? చేశారు. ఇక నాన్ ఇన్‌స్టిట్యూషనల్ కోటా 41 శాతం మాత్రమే సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. కాగా స్విగ్గీ ఇప్పటికే రూ.5,085 కోట్లను యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి సమీకరించింది. స్విగ్గీ ఈ ఇష్యూ ద్వారా వచ్చిన ఆదాయాన్ని టెక్నాలజీ, క్లౌడ్? ఇన్?ఫ్రాస్ట్రక్చర్?లో పెట్టుబడులకు, బ్రాండ్ మార్కెటింగ్?, బిజినెస్ ప్రమోషన్ సహా రుణ చెల్లింపులకు ఉపయోగించనుంది.

# హోండా థర్డ్ జనరేషన్ అమేజ్?లో అదిరిపోయే ఫీచర్స్! తెలిస్తే షాకవ్వాల్సిందే! లాంచ్ ఎప్పుడంటే?

భారత్ మార్కెట్లోకి హోండా అమేజ్? థర్డ్ జనరేషన్! ఫీచర్స్, స్పెసిఫికేషన్స్ ఇవే! ప్రముఖ కార్ల తయారీ సంస్థ హోండా భారత్ మార్కెట్లోకి థర్డ్ జనరేషన్ అమేజ్ కారును లాంచ్? చేసేందుకు ఇప్పటికే ముహూర్తం ఖరారు చేసింది. థాయిలాండ్?లోని హోండా ఆర్ అండ్ డీ ఆసియా పసిఫిక్ సెంటర్‌లో డిజైన్ చేసిన 2024 అమేజ్ కారును డిసెంబర్ 4న మార్కెట్?లోకి విడుదల చేయనుంది. అయితే కొత్త జెనరేషన్? కారులో హోండా పలుమార్పులు చేసినట్లు, ముఖ్యంగా అధునాతన ఫీచర్స్?ను పొందుపరిచినట్లు సమాచారం. అవేంటంటే? థర్డ్ జనరేషన్ హోండా అమేజ్ మోడల్?లో ఎల్ఈడీ హెడ్ లైట్లతోపాటు రీ డిజైన్డ్ గ్రిల్?, జడ్-షేప్డ్ ఎల్ఈడీ టెయిల్ లైట్స్, న్యూ అల్లాయ్ వీల్స్, రీ డిజైన్డ్ డాష్ బోర్డ్, స్లీక్ ఎయిర్ వెంట్స్, న్యూ ఫ్రీ స్టాండింగ్ టచ్ స్క్రీన్? ఇన్ఫోటైన్?మెంట్ సిస్టమ్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, వైర్ లెస్ ఛార్జర్, క్రూయిజ్ కంట్రోల్?తోపాటు సేఫ్టీ కోసం సిక్స్ ఎయిర్ బ్యాగ్స్ ఉంటాయని తెలుస్తోంది. హోండా అమేజ్ కారు 1.2 లీటర్ల 4 సిలిండర్ ఎస్ఓహెచ్?సీ ఐ-వీటెక్ పెట్రోల్ ఇంజిన్ (90 పీఎస్ పవర్?, 110 ఎన్ఎం టార్క్)తో అందుబాటులోకి రాబోతుందని సమాచారం. ఈ కారులో 360-డిగ్రీ సరౌండ్ వ్యూ కెమెరా? ఉంటుందని తెలుస్తోంది. కారు క్యాబిన్ నలుపు, లేత గోధుమరంగు రంగులో, సీట్స్? ఇంటీరియర్ థీమ్‌కు అనుగుణంగా ఉంటాయని సమాచారం. పాత మోడల్ హోండా అమేజ్ కారు ధర రూ.7.19 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి రూ.9.95 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకు ఉంది. న్యూ హోండా అమేజ్ ధర బహుశా రూ.7.25 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.10.10 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకు పలుకుతుందని అంచనా. హోండా తన ఫస్ట్ జనరేషన్ అమేజ్ కారును 2013లో, సెకండ్ జనరేషన్?ను 2018లో మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఇప్పుడు తీసుకొస్తున్న థర్డ్ జనరేషన్? అమేజ్? మోడల్? - మారుతి సుజుకి న్యూ డిజైర్, హ్యుందాయ్ ఆరా, టాటా టిగోర్ మోడల్ కార్లతో కచ్చితంగా పోటీ పడే అవకాశం ఉంది.

# కాస్త ఊరట! ఉల్లి ధరల మంటకు కేంద్రం బ్రేకులు!

మండుతున్న ఉల్లి ధరలు - తగ్గిన టమాటా రేట్లు - స్థిరంగా బంగాళాదుంప ధరలు దేశంలో ఉల్లి ధరలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో, రేట్లను స్థిరీకరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. బఫర్ స్టాక్స్? నుంచి రిటైల్ మార్కెట్లోకి ఉల్లిని వీలైనంత ఎక్కువగా సరఫరా చేయాలని నిర్ణయించినట్లు మంగళవారం తెలిపింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, దేశ రాజధాని నగరం దిల్లో ఉల్లిపాయల రిటైల్ ధర కిలో రూ.67 ఉండగా, అఖిల భారత సగటు రిటైల్ ధర కిలోకు రూ.58గా ఉంది.

# దీర్ఘకాలిక డిమాండ్లను పరిష్కరించాలని గ్రామీణ వైద్యుల నిరసన




అనంతపురం,, వైద్యం (కదిలించే వార్త) అక్టోబర్ 01 : దీర్ఘకాలిక డిమాండ్లను పరిష్కరించాలని గ్రామీణ వైద్యుల నిరసన : ఆరోగ్యాంధ్ర నిర్మాణమే ధ్యేయంగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి వచ్చిన వైద్యాధికారులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు నిరసన తెలియజేశారు. ఇందులో భాగంగా దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న తమ న్యాయమైన టైం బౌండ్ ప్రమోషన్లను వెంటనే అమలుపరచాలని, ఇప్పటికే చాలామంది సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ 25 ఏళ్ళు పైబడి ఇదే క్యాడర్లో పనిచేసి రిటైర్డ్ అయ్యారని, సాధారణంగా ఆరు సంవత్సరాలకు సీనియర్ సివిల్ అసిస్టెంట్ సర్జన్, 12 సంవత్సరములకు డిప్యూటీ సివిల్ సర్జన్, 18 సంవత్సరములకు సివిల్ సర్జన్ అలాగే 24 సంవత్సరములు సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి స్పెషల్ గ్రేడ్ సివిల్ సర్జన్ లలో పదోన్నతి కల్పించాల్సి ఉన్నది. సెకండరీ హెల్త్ సర్వీసెస్ మరియు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్లో ఈ క్యాడర్ కి సమానంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ మరియు ప్రొఫెసర్ లుగా పదోన్నతులు 2015-16 సంవత్సరం నుండి కల్పిస్తున్నారు. గత నెలలో సెకండరీ హెల్త్ సర్వీసులో కేవలం రెండు సంవత్సరాలు పూర్తయిన సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు పదోన్నతి కల్పిస్తూ డిప్యూటీ సివిల్ సర్జన్ హోదా ఇచ్చారు. వీరికి కనీసం ప్రొబేషన్ పీరియడ్ కూడా డిక్లేర్ కాలేదు. కానీ మా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పరిధిలో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ప్రైమరీ హెల్త్ డాక్టర్స్ కు గత 25 సంవత్సరాలుగా ఎంట్రీ క్యాడర్ లో అనగా సివిల్ అసిస్టెంట్ సర్జన్ గానే పని చేయించుకుంటున్నారు. ఎటువంటి ప్రమోషన్ లేదు ఆర్థిక ప్రయోజనం లేదు.ఇది మాకు తీవ్ర అశాంతికి, మనోవేదనకు ,స్వీయ గౌరవానికి భంగం కలిగిస్తున్నది. ఈ ప్రతిపాదన విభాగం, తేదీ 23.4.2008 మరియు విభాగం, తేదీ 2.5.2008 ప్రకారం ఏర్పాటుచేసిన కమిటీ నివేదిక సిఫార్సులపై ఆధారపడి ఉంది. కమిటీ పేర్కొన్నది ఏమిటంటే, డిప్యూటీ సివిల్ సర్జన్లు మరియు సివిల్ సర్జన్ల ఖాళీలు పరిమితంగా ఉండటంతో, కొంతమంది వైద్యులు సివిల్ అసిస్టెంట్ సర్జన్లుగానే రిటైర్ అవుతున్న పరిస్థితులు వస్తున్నాయి. అందువల్ల కమిటీ బోధన చేయని వైద్యులకు రెండు టైమ్ బౌండ్ ప్రమోషన్లు ఇవ్వాలని సిఫార్సు చేసింది. మొదటగా 8 సంవత్సరాలు పూర్తి చేసిన తర్వాత డిప్యూటీ సివిల్ సర్జన్‌గా, ఆ తర్వాత మరో 8 సంవత్సరాలు పూర్తి చేసిన తర్వాత సివిల్ సర్జన్‌గా పదోన్నతి ఇవ్వాలని సూచించింది. ఇది ఖాళీల లభ్యతకు సంబంధం లేకుండా ఉండాలి మరియు వారికి (తమ స్థానంలోనే పదోన్నతి) ఇవ్వాలి అని పేర్కొంది. అలాగే, పదోన్నతి ఇచ్చిన తరువాత కూడా అధికారులు ఇప్పటివరకు చేస్తున్న విధులనే కొనసాగిస్తారు, అప్పగించిన పనిలో ఎలాంటి మార్పు ఉండదని కూడా స్పష్టం చేసింది. అలాగే గ్రామీణ ప్రాంత వైద్యులు తమ సర్వీసులో మూడు సంవత్సరాల పూర్తయిన తర్వాత ఉన్నత విద్యపై ఇన్ సర్వీస్ కోటాలో పీజీ విద్య అభ్యసించడానికి గతంలో 30% రిజర్వేషన్ కల్పించేవారు. అది గత సంవత్సరం నుండి 15% కుదించి లిమిటెడ్ బ్రాంచీలకు మాత్రమే వెళ్లి పీజీ చేసుకోవడానికి పర్మిషన్ ఇచ్చారు. దీనికి జీవో నెంబర్ 99 జోడించారు. ఈ జీవోని రద్దు చేస్తూ కనీసం 20% ఇన్ సర్వీస్ పీజీ కోట కల్పించి అన్ని బ్రాంచీల్లో పీజీ ఉన్నత విద్య అభ్యసించడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాము అలాగే 2020లో వైద్య వృత్తి లోకి వచ్చిన సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ కి నోషనల్ ఇంక్రిమెంట్ కల్పించాలని మరియు ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కి అలవెన్స్ ఇవ్వాలని ఈ కూటమి ప్రభుత్వానికి సవినయంగా తెలియజేసుకుంటున్నాము . ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పీహెచ్సీ డాక్టర్ల అసోసియేషన్ వైద్యులు లోకేష్, శివ సాయి, రాజేష్ రమేష్, మనోజ్, సురేందర్ రెడ్డి ,గణేష్, దిలీప్, పద్మ ,సుమన్ కుమార్, సుధాకర్ ,ప్రవీణ్ కుమార్ శివ శంకర నాయక్,జయ కుమార్ నాయక్, కేశవా నంద, మాధవ్, దేవేంద్ర నాయక్ ,నంద కిరన్, మరియు లేడీ డాక్టర్లు స్వాతి, ఆసియా,తరున సాయి, ప్రీతి,తేజస్విని, ఉన్నతి,శావని,ఎమీమ భూషణ్, సుస్మిత,లక్ష్మి చందన, హనీషా తెహరినిషా పాల్గొన్నారు.అలాగే ఈ కార్యక్రమానికి సీనియర్ వైద్యులు డాక్టర్ జి నారాయణస్వామి, శ్రీనివాస బాబు,విష్ణుమూర్తి తమ మద్దతును తెలియజేశారు ఈ కార్యక్రమం అనంతరం ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించి గ్రామీణ ప్రజలకు సత్వర వైద్యం అందించే అవకాశం ఇస్తారని పూర్తి నమ్మకంతో విశ్వసిస్తున్నాము అన్నారు.

# మీ హోమ్ రెనోవేషన్? కోసం లోన్? కావాలా? ఇలా చేస్తే చాలు - తక్కువ వడ్డీతో రుణం గ్యారెంటీ



మీ పాత ఇంటిని రినోవేషన్ చేయించాలా? ఇందుకోసం బ్యాంక్? లోన్ కావాలా? ఈ సింపుల్ టిప్స్ మీ కోసమే! చాలా మంది తమ పాత ఇంటిని సరికొత్తగా తీర్చిదిద్దుకోవాలని అనుకుంటారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో అది అంత ఈజీ వ్యవహారం కాదు. హోమ్ రెనోవేషన్?కు చాలా పెద్దమొత్తంలో డబ్బులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం హోం రినోవేషన్ లోన్‌ను తీసుకుంటే బెటర్. ఈ లోన్‌ను తీసుకునేటప్పుడు పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**ఇంటి విలువకు రెక్కలు**

కొత్త ఇంటిని నిర్మించడానికి, పాత ఇంటికి రినోవేషన్ చేయించడానికి మధ్య చాలా తేడా ఉంది. కొత్త ఇల్లు కట్టడానికి ఎంత ఖర్చవుతుందో మనం ముందే అంచనా వేయొచ్చు. కానీ పాత ఇంటి పునరుద్ధరణ ఖర్చును ముందే అంచనా వేయలేం. పాత ఇంటి అసలు నిర్మాణం దెబ్బతినకుండా దాన్ని జాగ్రత్తగా పునరుద్ధరించాల్సి ఉంటుంది. రిస్క్ తీసుకొని మనం పాత ఇంటిని పునరుద్ధరిస్తే, కచ్చితంగా దాని మార్కెట్ విలువ పెరుగుతుంది. అందుకే హోం రినోవేషన్ వల్ల ఆ ఇంటి యజమానులకు లాభమే తప్ప నష్టం కలగదు.

**మరమ్మతు ఖర్చులకు చెల్లు**

ఇంటిని రినోవేషన్ చేయిస్తే యజమానికి ప్రతి సంవత్సరం చాలా మరమ్మతు ఖర్చులు మిగిలిపోతాయి. పాత ఇంటికి పదేపదే మరమ్మతులు చేయించాల్సి వస్తుంటే, తప్పకుండా హోం రినోవేషన్‌కు మొగ్గుచూపడం బెటర్. రినోవేషన్ చేయించే క్రమంలో ఇంటిలో వాస్తుపరమైన మార్పులు చేసుకోవచ్చు. అదనంగా గదులు నిర్మించుకోవచ్చు. కొత్త అవసరాలకు అనుగుణంగా ఇంట్లో మార్పులు చేయొచ్చు. ఇవన్నీ కలిసి రినోవేషన్ తర్వాత ఇంటి విలువను పెంచుతాయి.

**వడ్డీరేటు, రీపేమెంట్**

ఇంటి రినోవేషన్ లోన్‌ను బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి రుణం తీసుకోవచ్చు. సాధారణ హోం లోన్ వడ్డీ రేట్లే ఈ లోన్‌కు కూడా వర్తిస్తాయి. ఫ్లోటింగ్ వడ్డీరేటు లేదా నిర్దిష్ట కాల స్థిర వడ్డీరేటుల్లో ఏదైనా ఒకదాన్ని మనం ఎంపిక చేసుకోవాలి. ఇంటి ప్రస్తుత మార్కెట్ ధరపై ప్రతిపాదిత సీలింగ్‌కు లోబడి రినోవేషన్ వ్యయ అంచనాలో 100 శాతం దాకా లోన్ చేస్తారు. క్రెడిట్ స్కోరు బాగా ఉన్నవారికి వడ్డీరేటు తక్కువగా ఉంటుంది. మెటీరియల్స్, లేబర్ ఖర్చులు, కాంట్రాక్టర్ ఫీజుల వంటి రినోవేషన్ ఖర్చుల కోసం ఈ ఫండ్స్‌ను వాడాలి. ఈ లోన్ రీపేమెంట్ రూల్స్ సరళతరంగానే ఉంటాయి. హోం రినోవేషన్ లోన్‌కు వ్యక్తిగతంగా లేదా ఉమ్మడిగా కూడా దరఖాస్తు చేయొచ్చు. లోన్ కాలవ్యవధి 15 సంవత్సరాల వరకు ఉంటుంది. రుణం తీసుకునే సమయంలో మీ వయసు, ఇంటి వయసు, మీ ఆదాయం మొదలైన వాటి ఆధారంగా రుణ కాలవ్యవధిని నిర్ణయిస్తారు.

**ఆర్థిక పరిస్థితిపై అంచనాకు వచ్చాకే**

మీ ఆర్థిక పరిస్థితి, అవసరాలకు సరిపోయేలా ఉండే హోం రినోవేషన్ లోన్‌ను ఎంచుకోవాలి. ప్రతినెలా ఎంతమేర ఈఎంఐ చెల్లించగలరు? అనే దానిపై మీకు స్పష్టమైన అంచనా ఉండాలి. హోం రినోవేషన్ కోసం వాడే మెటీరియల్స్, పనివాళ్ల ఖర్చులకు ఎంత డబ్బులు అవసరం అవుతాయనే దానిపైనా ముందస్తు ఎస్టిమేషన్‌ను రూపొందించుకోవాలి. స్థానిక సంస్థల అనుమతులు, అత్యవసర ఖర్చులు వంటి అన్ని ఖర్చులను కలుపుకొని లెక్కలు వేసుకోవాలి. ఇవన్నీ చూసుకున్న తర్వాతే హోం రినోవేషన్ లోన్ కోసం బ్యాంకుకు వెళితే బెటర్. తొందరపాటులో లోన్ తీసుకొని తర్వాత కట్టలేకపోతే ఇబ్బందుల్లో పడతారు. ఈ లోన్‌కు సంబంధించిన వడ్డీ కాంపోనెంట్‌పై సెక్షన్ 24 కింద సంవత్సరానికి రూ.30 వేల వరకు పన్ను ప్రయోజనం లభిస్తుంది.

**పర్సనల్ లోన్**

ఇంటి రినోవేషన్ కోసం మనం బ్యాంకు నుంచి పర్సనల్ లోన్ తీసుకోవచ్చు. మంచి క్రెడిట్ స్కోరు ఉన్నవారికి ఈ లోన్‌ను పూచీకత్తు లేకుండానే ఇస్తారు. కొన్ని బ్యాంకులు రూ.25 లక్షల దాకా పర్సనల్ లోన్ ఇస్తాయి. హోం రినోవేషన్ లోన్‌తో పోలిస్తే పర్సనల్ లోన్‌లో వడ్డీ రేటు ఎక్కువ. లోన్ రీపేమెంట్ కాల వ్యవధి ఐదేళ్లలోపు ఉంటుంది. ఎక్కువ విలువగల షేర్లు/మ్యూచువల్ ఫండ్లు కలిగి ఉన్నవారు వాటిపైనా లోన్ తీసుకోవచ్చు.

**టాప్-అప్ లోన్**

ఇప్పటికే హోం లోన్ ఉన్నవారు ఇంటి రినోవేషన్‌ను చేయదలిస్తే టాప్-అప్ లోన్ కోసం అప్లై చేయొచ్చు. టాప్-అప్ లోన్‌లో భాగంగా మీ ప్రస్తుత హోం లోన్ అమౌంటుకు మించి అదనపు నిధులను తీసుకోవచ్చు.ఈ ఫండ్స్‌ను హోం రినోవేషన్ సహా వివిధ పనుల కోసం వాడుకోవచ్చు. లోన్ అగ్రిమెంటుపై సంతకం చేసే ముందు నిబంధనలను పూర్తిగా చదువుకోవాలి. వడ్డీ రేట్లు, రీపేమెంట్ షెడ్యూల్, ముందస్తు చెల్లింపు జరిమానాలు, ఏవైనా అదనపు ఛార్జీల సమాచారాన్ని తెలుసుకోవాలి.

**ఈ డాక్యుమెంట్స్ తప్పనిసరి**

హోం రినోవేషన్ లోన్‌కు అప్లై చేయాలంటే కొన్ని డాక్యుమెంట్స్ తప్పనిసరి. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పత్రం, ఆదాయ రుజువు, ఆస్తి టైటిల్ డీడ్, గత ఆరు నెలల బ్యాంకు స్టేట్‌మెంట్, పునరుద్ధరణ పనికి సంబంధించిన ఇంజనీర్? అంచనాకు సంబంధించిన ప్రాథమిక డాక్యుమెంట్స్ సిద్ధం చేసుకోవాలి. ఇప్పటికే హోం లోన్ తీసుకున్న వాళ్లకు ఈ డాక్యుమెంటేషన్ ప్రక్రియ చాలా ఈజీగా అయిపోతుంది. కొన్ని బ్యాంకులు పే స్లిప్ కూడా అడగవు. ఇంటి యజమాని ఇచ్చిన అంగీకార లేఖ సరిపోతుంది. స్వయం ఉపాధి పొందేవారు రుణాన్ని తిరిగి చెల్లించగలరని నిరూపించడానికి ఆదాయ రుజువులను చూపించాలి.

# వలస కార్మికుడికి వర్క్ కాంపెయిన్ చేసిన యాక్టివ్ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి

**డిప్యూటీ లేబర్ కమిషనర్ కు వినతి**

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్**

అనంతపురం, (కదిలించే వార్త) అక్టోబర్ 01 : రాప్తాడు మండలం అంపాపురం 33/11 ట్రాన్స్కో సబ్ స్టేషన్ పరిధిలో సెప్టెంబర్ 20వ తేదీ మన్నెల గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ గోపాల్ నాయుడు, రాప్తాడు మండలం ట్రాన్స్కో ఏ ఈ ఈ శివప్రసాద్ నాయుడు, పర్యవేక్షణలో విద్యుత్తు లైన్ మార్పు పనులు చేస్తున్న నేపథ్యంలో విద్యుత్ ప్రమాదానికి గురై కర్నూల్ మెరుగైన వైద్యం కోసం వెళ్లగా అక్కడి నుంచి హైదరాబాదుకు ఇసుకపోగా 26వ తేదీ సెప్టెంబర్ చనిపోయారు. వీటికి ప్రధాన కారణం కాంట్రాక్టర్ గోపాల్ నాయుడు, ఎలక్ట్రిసిటీ ఏఈఈ శివప్రసాద్ బాధ్యులు. శివప్రసాదను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా సూపరెంట్ ఇంజనీర్ ప్రకటన చేశారు సస్పెండ్ చేసినంత మాత్రాన చనిపోయిన వలస కార్మికుడు ప్రాణం తిరిగి రాదు. వారి కుటుంబానికి ఒకరే జీవనాధారం. జిల్లా డిప్యూటీ లేబర్ కమిషనర్ శ్రీ లక్ష్మి నరసయ్య సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ వలస కార్మికుడు దివంగత శ్రీ ఎస్.కె. బైసీకి ఉద్యోగుల పరిహార చట్టం, 1923 కింద పరిహారం మంజూరు చేయవలసిందిగా కోరారు

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం, మాల్దా జిల్లా, పత్రికా ప్రకటన

వలస కార్మికుడికి వర్క్ కాంపెయిన్ చేసిన యాక్టివ్ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి

డిప్యూటీ లేబర్ కమిషనర్ కు వినతి

,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్

అనంతపురం జిల్లా,రాప్తాడు మండలం అంపాపురం 33/11 ట్రాన్స్కో సబ్ స్టేషన్ పరిధిలో సెప్టెంబర్ 20వ తేదీ మన్నెల గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ గోపాల్ నాయుడు, రాప్తాడు మండలం ట్రాన్స్కో ఏ ఈ ఈ శివప్రసాద్ నాయుడు, పర్యవేక్షణలో విద్యుత్తు లైన్ మార్పు పనులు చేస్తున్న నేపథ్యంలో విద్యుత్ ప్రమాదానికి గురై కర్నూల్ మెరుగైన వైద్యం కోసం వెళ్లగా అక్కడి నుంచి హైదరాబాదుకు ఇసుకపోగా 26వ తేదీ సెప్టెంబర్ చనిపోయారు. వీటికి ప్రధాన కారణం కాంట్రాక్టర్ గోపాల్ నాయుడు, ఎలక్ట్రిసిటీ ఏఈఈ శివప్రసాద్ బాధ్యులు. శివప్రసాదను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా సూపరెంట్ ఇంజనీర్ ప్రకటన చేశారు సస్పెండ్ చేసినంత మాత్రాన చనిపోయిన వలస కార్మికుడి ప్రాణాలు తిరిగి రావు. వారి కుటుంబానికి అతనే జీవనాధారం కాబట్టి దివంగత శ్రీ ఎస్.కె. బైసీకి ఉద్యోగుల పరిహార చట్టం, 1923 కింద పరిహారం మంజూరు చేయవలసిందిగా డిప్యూటీ లేబర్ కమిషనర్ బుధవారం కలిసి చర్చించడం జరిగింది.అ విషయం



బెంగా రాష్ట్రం, మాల్దా జిల్లా, పోస్ట్ ఎక్బోర్నా, సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన కార్మికుడు శ్రీ ఎస్.కె. బైసీ (శ్రీ చంద్ పారా కుమారుడు), అనంతపురం జిల్లా రాప్తాడు మండలం, హంపాపురం సబ్‌స్టేషన్ కింద 33/11 కేవీ విద్యుత్ స్తంభంపై విధులు నిర్వర్తిస్తున్న సమయంలో 20/9/2025 నాడు కాంట్రాక్టర్, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వలస కార్మికుడు దురదృష్టవశాత్తు విద్యుదాఘాతానికి గురై మరణించారు. శ్రీ బైసీ గారు నెలకు రూ. 15,000/- వేతనం పొందుతూ తన కుటుంబానికి ఏకైక జీవనాధారంగా ఉన్నారు. ఆయన ఆకస్మిక మరణంతో వారి కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఉద్యోగుల పరిహార చట్టం, 1923 ప్రకారం, దివంగత కార్మికుడి కుటుంబానికి తక్షణమే చట్టపరమైన పరిహారం మంజూరు చేయవలసిందిగా మీ కార్యాలయాన్ని వినయపూర్వకంగా కోరుతున్నాము. ఈ విషయంలో మీ కార్యాలయం తక్షణ చర్యలు తీసుకుంటే, కార్మిక కుటుంబానికి కొంత ఆర్థిక భరోసా లభిస్తుంది.. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి నాగమణి జిల్లా కార్యదర్శులు మన్నెల రామాంజనేయులు, శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# కాంతారా చాప్టర్ 1లో ప్రభాస్ సర్ ప్రైజ్..?





రిషబ్ శెట్టి కాంతారా ప్రీక్వెల్ గా కాంతారా చాప్టర్ 1 వస్తుంది. ఈ సినిమాను భారీ బడ్జెట్ తో ఎంతో కష్టపడి రిషబ్ శెట్టి తెరకెక్కించారు. అక్టోబర్ 2 సరిగ్గా విజయదశమి రోజు ఈ సినిమా రిలీజ్ అవుతుంది. 3 ఏళ్ల క్రితం వచ్చిన కాంతారా సినిమాలో రిషబ్ శెట్టి తన నటనతో ఏకంగా బెస్ట్ యాక్టర్ గా నేషనల్ అవార్డ్ అందుకున్నాడు. ఐతే ఈ ప్రీక్వెల్ లో మరోసారి తన మార్క్ నటనతో అదరగొట్టేలా ఉన్నారు. సినిమాలో ప్రభాస్ క్యామియో.. కాంతారా చాప్టర్ 1 లో రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తుంది. సినిమా ప్రీక్వెల్ కథ కాంతారా కన్నా భారీగా ఉండబోతుంది. ఇప్పటికే సినిమా ట్రైలర్ బజ్ క్రియేట్ చేసింది. ఐతే రిషబ్ శెట్టి కాంతారా చాప్టర్ 1 లో ప్రభాస్ కూడా ఉంటాడట. అదేంటి ప్రభాస్ సినిమాలో ఏదైనా క్యామియో చేశాడా లేదా వాయిస్ ఓవర్ ఏమైనా ఇచ్చాడా అంటే.. కాంతారా చాప్టర్ 1 లో ప్రభాస్ నటించలేదు.. వాయిస్ ఓవర్ ఇవ్వలేదు. ప్రభాస్ లేటెస్ట్ సినిమా రాజా సాబ్ ట్రైలర్ కాంతారా చాప్టర్ 1 తో వస్తుంది. అంటే దసరాకి ట్రైలర్ రిలీజ్ ప్లాన్ చేశారు మేకర్స్. ఈ క్రమంలో కాంతారా చాప్టర్ 1 ప్రదర్శించే అన్ని సెంటర్స్ లో రాజా సాబ్ ట్రైలర్ రిలీజ్ చేస్తున్నారు. సో కాంతారా 1 చూడాలని వెళ్లిన ఆడియన్స్ కి ప్రభాస్ రాజా సాబ్ ట్రైలర్ ట్రీట్ కూడా ఉండబోతుంది. థమన్ మ్యూజిక్ హైలెట్.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ సినిమాను మారుతి డైరెక్ట్ చేస్తున్నారు. సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ నటిస్తున్నారు. రాజా సాబ్ కి థమన్ మ్యూజిక్ కూడా మరో హైలెట్ అయ్యేలా ఉంటుందని అంటున్నారు. సో కాంతారా ఫ్యాన్స్ కి ప్రభాస్ ట్రైలర్ కూడా సర్ ప్రైజ్ చేయబోతుంది. రాజా సాబ్ సినిమా 2026 జనవరి 9న రిలీజ్ లాక్ చేశారు. సంక్రాంతికి ఆల్రెడీ చిరంజీవి, రవితేజ, శర్వానంద్ సినిమాలు వస్తున్నాయి. వాటికి రాజా సాబ్ గట్టి పోటీ ఇచ్చేలా ఉంది. ఇక కాంతారా ఒక డివోషనల్ కథతో వస్తుంది. ఈ ప్రీక్వెల్ లో రిషబ్ శెట్టి ఇంకా డెప్త్ గా కథ కథనాలు చెప్పబోతున్నారని తెలుస్తుంది. కాంతారా లో కాదు ఈ సినిమాలో కొన్ని ఎపిసోడ్స్ అయితే ఆడియన్స్ మైండ్ లో గుర్తుండిపోయేలా చేస్తాయట. సినిమాకు అజనీష్ లోక్ నాథ్ మ్యూజిక్ కూడా మరో హైలెట్ అని

# 'జైలర్ -2' డేట్ లాక్ చేసిన సూపర్ స్టార్!




సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో 'జైలర్ 2' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాపై పాన్ ఇండియాలో ఎలాంటి అంచనాలున్నాయో చెప్పాల్సిన పనిలేదు. %-%జైలర్%-% భారీ విజయం సాధించడంతో రెండవ భాగంగాపై అంచనాలు అంతంతకు రెట్టింపు అవుతున్నాయి. ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా? అని ప్రేక్షకాభిమానులంతా ఎంతో ఎగ్జైట్ మెంట్ తో ఎదరు చూస్తున్నారు. 'కూలీ' కూడా అంచనాలు అందుకోవడంలో విఫలమవ్వడంతో? 'జైలర్ 2' తో ఆలెక్కలన్నీ సరిచేస్తారని అభిమానులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో రజనీకాంత్ నోట రిలీజ్ డేట్ రావడం సంచలనంగా మారింది. ఈ చిత్రాన్ని జూన్ 12న రిలీజ్ చేస్తున్నట్లు రజనీకాంత్ కేరళ వెళ్లి తిరుగొస్తున్న సమయంలో ప్రకటించారు. ఇప్పుడీ అనూహ్య ప్రకటన అంతే సంచలనంగా మారింది. సాధారణంగా సినిమా రిలీజ్ తేదీని నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటిస్తుంది. రిలీజ్ తేదీల విషయంలో హీరోలు కల్పించుకోరు. నిర్మాణ సంస్థ చెప్పే వరకూ కూడా హీరో నోరు విప్పరు. ఒకవేళ హీరో లీక్ చేసినా నిర్మాణ సంస్థ చెప్పిన తర్వాతే చెబుతారు. ఈ నేపథ్యంలో రజనీ కేరళ టూర్ రిటర్న్ జర్నీలో చెప్పడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిర్మాణ సంస్థ చేయాల్సిన పనిని రజనీ చేసారేంటి? అంటూ సోషల్ మీడియా వేదికగా విమర్శలొస్తున్నాయి. ఓ పెద్ద సినిమా రిలీజ్ తేదీని ఇంత సింపుల్ గా ఎలా ప్రకటిస్తారంటూ మరికొంత మంది వాదనలకు దిగుతున్నారు. ప్రకటన అన్నది ఓ సంచలనంగా ఉండాలి తప్ప ఇంత సింపుల్ గా ఉంటే ఎలా? అంటున్నారు. జూన్ టార్గెట్ గా పెట్టుకుని ప్రకటించిన తేదీ తప్ప ఇది కచ్చితమైన తేదీ కాదని అంటున్నారు. అయితే నిర్మాణ సంస్థ రజనీకాంత్ కి చెప్పకుండానే ఆయన ఇలా ప్రకటించారా? అంత సాహసం ఆయనెందుకు చేస్తారు? అని మరో వర్గం వాదోస్తోంది.మరి ఈ విమర్శ, వ్యతిరేకతకు తెర పడాలంటే నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ అధికారికంగా క్లారిటీ ఇస్తే ఇలాంటి అనవసర చర్చకు తెరపడుతుంది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ 60 శాతం పూర్తయింది. పెండింగ్ చిత్రీకరన కూడా వీలైనంత త్వరగా ముగించాలని దిలీప్ అండ్ కో నిరంతనం పని చేస్తోంది. ఈ సినిమా షూటింగ్ మొదలైన నాటి నుంచి మధ్యలో విరామాలు కూడా ఇచ్చారు. కూలీ సినిమాతో పాటు షూటింగ్ జరగడం...ఆ సినిమా రిలీజ్ సమయంలో ప్రచారం కోసం రజనీ కాంత్ బ్రేక్ తీసుకోవడం తెలిసిందే

# ట్రెడిషనల్ లుక్ లో హీట్ పెంచుతున్న పాయల్..నడుము వయ్యారాలతో!




సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ వాడకం పెరిగి పోయిన తర్వాత ప్రతి ఒక్కరు కూడా తమ ఉనికిని చాటుకోవడానికి నిత్యం శ్రమిస్తూనే ఉన్నారు. అందులో భాగంగానే జూనియర్లను మొదలుకొని సీనియర్ స్టార్ హీరోయిన్ల వరకు ప్రతి ఒక్కరు తమ అందాలు ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచు కుంటున్నారు. ఇలా సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను పెంచుకొని అటు దర్శక నిర్మాతల దృష్టిలో పడుతున్నారని చెప్పవచ్చు.. ఈ క్రమంలోనే అవకాశాల కోసం మరో హీరోయిన్ ట్రెడిషనల్ లుక్ లో కనిపిస్తూనే తన అందాలతో హీట్ పెంచుతోంది. ఆమె ఎవరో కాదు పాయల్ రాజ్ పుత్.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ తో ఆకట్టుకునే ఈమె.. గత రెండు మూడు రోజులుగా ట్రెడిషనల్ లుక్కులో దర్శనమిస్తున్న విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే తాజాగా ప్రత్యేకంగా డిజైన్ చేసిన పింక్ కలర్ లెహంగా ధరించి.. దానికి కాంబినేషన్లో గోల్డెన్ కలర్ స్లీవ్ లెస్ డీప్ వీ నెక్ బ్లౌజ్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా బ్లౌజ్ లెహంగా మధ్య నడుమును హైలైట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ట్రెడిషనల్ లుక్ అంటూనే హాట్ లుక్ లో అందాలను ఆరబోస్తూ యువతకు నిద్ర లేకుండా చేస్తోంది ఈ ముద్దుగుమ్మ అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. మొత్తానికైతే పాయల్ షేర్ చేసిన ఈ ఫోటోలు మరింత వైరల్ గా మారుతున్నాయి. పాయల్ రాజ్ పుత్ విషయానికి వస్తే.. 1992 డిసెంబర్ 5న న్యూఢిల్లీలో విమల్ కుమార్ రాజ్ పుత్, నిర్మల్ రాజ్ పుత్ దంపతులకు జన్మించారు. ఈమె తన తల్లిదండ్రులతో కలిసి ముంబైలో నివసిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఇటీవలే పాయల్ తన తండ్రిని కోల్పోయారు. ప్రస్తుతం తల్లితో కలిసి ఉంటున్నారు. చిన్ననాటి నుండే నటనపై మక్కువ ఉండడంతో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి సినీ రంగంలోకి అడుగు పెట్టింది. అలా పాయల్ హిందీ టెలివిజన్ సీరియల్ తో పాటు పంజాబీ సినిమా చన్నా మేరేయా (2017) సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది.. 2018లో తెలుగు సినిమా ఆర్ఎక్స్ 100 ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ప్రముఖ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో కార్తికేయ హీరోగా వచ్చిన ఈ సినిమాలో పాయల్ ఒకవైపు హీరోయిన్గా నటిస్తూనే.. మరొకవైపు విలన్ గా చేసి తన నటనతో అబ్బురపరిచింది. ఆర్ఎక్స్ 100 సినిమాతో భారీ క్రేజ్ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఒకవైపు పంజాబీ, హిందీ చిత్రాలలో నటిస్తూనే మరొకవైపు తెలుగులో ఎన్టీఆర్:కథానాయకుడు, సీత, ఆర్డిఎక్స్ లవ్, వెంకీ మామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, జిన్నా, మాయ పేటిక వంటి చిత్రాలలో నటించింది. ఇక చివరిగా మంగళవారం సినిమాలో నటించి ఒక్కసారిగా భయపెట్టేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం తమిళ్ లో కూడా సినిమాలు చేస్తున్నట్లు సమాచారం.






# కనకవతి దయ, ధైర్యంతో లొంగదీసుకుంటుంది!



కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ ఇప్పుడో సంచలనం. వరుసగా పాన్ ఇండియా సినిమాలకు కమిట్ అవ్వడంతో నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. టాలీవుడ్ లో చేసింది ఒక్క సినిమా అయినా? నేచురల్ బ్యూటీ కనెక్ట్ వైనం సంథింగ్ స్పెషల్. అమ్మడికి తెలుగింట అప్పుడే ఫాలోయింగ్ అంతకంతకు పెరుగుతుంది. %-%కాంతార చాప్టర్ వన్%-% హిట్ అయితే? ఆ ఫాలోయింగ్ పీక్స్ కు చేరుతుంది. ఈ సినిమాపై తెలుగు ఆడియన్స్ లో భారీ అంచనాలున్న సంగతి తెలిసిందే. కన్నడ తర్వాత తెలుగులోనే ఆ రేంజ్ లో అంచనాలున్నాయి. ఇప్పటికే రిలీజ్ అయిన ట్రైలర్ ఆకట్టుకుటుంది. గొప్ప పాత్రల్లో కనకవకతి ఒకరు: యువరాణి కనకవతి పాత్రలో రుక్మిణీ వసంత్ ఆహార్యం ఆకట్టుకుంటుంది. తాజాగా ఆ పాత్రను ఆడియన్స్ కు మరింత కనెక్ట్ చేసేలా రుక్మిణీ వసంత్ మరిన్ని వివరాలు రివీల్ చేసింది. తన కెరీర్ లోనే ప్రత్యేకంగా నిలిచిపోయే పాత్రల్లో కనకవతి పాత్ర ఒకటిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేసింది. మన జాన పద కళలను ముందుకు తీసుకెళ్లే అద్భుత మైన చిత్రంగా కొనియాడింది. - కనకవతి రాజవంశానికి చెందిన అమ్మాయి. కానీ ఆమెలో ఇసుమెత్తు కూడా గర్వం అనేది ఎక్కడా కనిపించదు. ఎంతో సున్నితమైన పాత్ర అది. కనకవతిలో ఉన్న దయ, దైర్యం చూసి ఎవరైనా లొంగిపోవాల్సిందే. ప్రేక్షకులకు కొత్త అనుభూతి: యువరాణి పాత్రలో కాస్తైనా పొగరుతనం కనిపిస్తుంది. కానీ ఈ యువరాణి మాత్రం అందుకు భిన్నంగా తెరపై కనిపిస్తుంది. యువరాణులు ఇలా కూడా ఉంటారా? అన్నంత కొత్తగా మలిచారు. సినిమాలో ప్రతీ సన్నివేశం ఎంతో అందంగా ఉంటుంది. ప్రేక్షకులు సినిమా చూస్తున్నంత సేపు ఓ కొత్త అనుభూతికి లోనవుతారంది. మొత్తానికి రుక్మిణి అనుకున్నది అనుకున్నట్లు జరిగితే? ఆమె పేరు అలియాస్ కనకవతిగా మారిపోవడం ఖాయం. ఈ సినిమాతో పాటు అమ్మడు మరిన్ని పాన్ ఇండియా సినిమాలతో బిజీగా ఉంది. వరుసగా పాన్ ఇండియా చిత్రాలు: యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటిస్తోన్న 'డ్రాగన్' లో నటిస్తోంది. ఎంతో మంది హీరోయిన్లు ఉన్నా దర్శకుడు ప్రశాంత్ నీల్ రుక్మిణిని ఎంపిక చేయడం విశేషం.అలాగే యశ్ హీరోగా నటిస్తోన్న 'టాక్సిక్' లోనూ నటిస్తోంది. ఇలా వరుసగా మూడు పాన్ ఇండియా సినిమాల్లో నటించడంతో? రుక్మిణీ వసంత్ పేరు అంతటా సంచలనంగా మారింది. రుక్మిణి కన్నడిగా కావడంతోనే ఇన్ని అవకాశాలు వచ్చాయి? అన్నది కాదనలేని వాస్తవంగానూ కనిపిస్తోంది.


# అఖండ-2 రిలీజ్ డేట్ అండ్ ఓటీటీ డీల్‌పై బిగ్ అప్డేట్



నందమూరి ఫ్యాన్స్ ఎంతో ఈగర్‌గా చూస్తున్న మోస్ట్ వెయిటెడ్ సినిమా 'అఖండ-2'. మ్యాన్ ఆఫ్ మాసెస్ బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం.. బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న అఖండకు సీక్వెల్‌గా రూపొందబోతుండగా.. ప్రేక్షకుల్లో హై ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. ఇక భారీ అంచనాల మధ్య అఖండ-2 చిత్రం సెప్టెంబర్ 25న రిలీజ్ కావాల్సి ఉండగా.. కొన్ని వర్క్స్ కంప్లీట్ అవ్వని కారణంగా పోస్ట్ పోన్ చేశారు మేకర్స్. అలాగే.. ఈ సినిమా వాయిదాపై బాలకృష్ణ కూడా స్పందిస్తూ.. అఖండ-2 డిసెంబర్‌లో రిలీజ్ అనుకుంటున్నాము. తమన్ సంగీతంపై మరింత సమయం కావాలని అన్నాడు. అఖండకు మించి అఖండ-2 50 రెట్లు బాక్సులు బద్దలైపోతాయి అంటూ చెప్పుకొచ్చారు. దీంతో ఈ సినిమా రిలీజ్ డేట్‌పై ఆడియన్స్‌లో క్యూరియాసిటీ నెలకొంది. ఈ క్రమంలోనే అఖండ-2 సినిమా రిలీజ్ డేట్‌పై ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాను డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు ఫిక్స్ అయ్యారట మేకర్స్. ఆల్మోస్ట్ ఈ డేట్ కన్ఫర్మ్ కాగా.. త్వరలోనే దీనిపై అఫీషియల్ పోస్టర్ రిలీజ్ చేయనున్నట్లు తెలుస్తుంది. అలాగే ఈ సినిమా ఓటీటీ హక్కులను ప్రముఖ సంస్థ జియో హాట్‌స్టార్ భారీ ధరకు సొంతం చేసుకున్నట్లు టాక్. ఇక ఈ మూవీని 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై ఎం తేజస్విని సమర్పణలో రామ్ అచంట, గోపీ అచంట నిర్మిస్తున్నారు. ఇందులో సంయుక్త, హర్షల్ కీలక పాత్రలో నటిస్తుండగా.. ఆది పినిశెట్టి విలన్‌గా కనిపించబోతున్నాడు.

## నేహాశెట్టి సాంగ్‌తో పాటు
## మరికొన్ని సీన్స్ యాడ్ చేయనున్న ఓజీ టీమ్.. ఎప్పటినుంచంటే?

: పవర్ స్టార్ పవన్ కల్యాణ్, డైరెక్టర్ సుజిత్ కాంబినేషన్‌లో తెరకెక్కిన 'ఓజీ'.. భారీ అంచనాల మధ్య ఈరోజు (సెప్టెంబర్ 25, 2025) థియేటర్‌లోకి వచ్చి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంటుంది. పవన్ కల్యాణ్‌ను మాస్ అండ్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో చూసిన ఫ్యాన్స్‌కు ఇది ఫుల్ మీల్స్ ట్రీట్ అని చెప్పుకోవచ్చు. అయితే.. ఓజీ సినిమాలో పలు సీన్స్ కట్ అయిన కారణంగా అభిమానులు కాస్త నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో నేహా శెట్టి స్పెషల్ సాంగ్ ఒకటి. ఓజీలో నేహా ఓ స్పెషల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు.. నేహా శెట్టి కూడా అఫీషియల్‌గా ఓ ఈవెంట్‌లో ప్రకటించింది. అయితే.. సినిమాలో ఆమె కనిపించకపోయే సరికి కాస్త నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు అభిమానులు. ఈ క్రమంలోనే వారికి కిక్ ఇచ్చే అప్డేట్ ఒకటి వచ్చింది. నేహా శెట్టి స్పెషల్ సాంగ్‌తో పాటు పలు సీన్స్ ఈ సోమవారం నుంచి యాడ్ చేయనున్నట్లు ఓ ట్వీట్ వైరల్ అవుతుంది. దీంతో మరోసారి థియేటర్స్‌కు వెళ్లి రచ్చ చేయాల్సిందే అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710